# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్ 24.08.2025 | 24 క్యారెట్లు 10,162.00 | కిలో వెండి 1,30,000 | 29 °C | సంపుటి:3 | సంచిక:236

www.vishalabharati.com




## మహిళలకు ఇందిరమ్మ చీరలు

- తెలంగాణలో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తుంటారు
- ప్రతి ఒక్కరు తమ కుటుంబంతో కలిసుండాలని కోరుకుంటారు
- ఎక్కడెక్కడో ఉన్న వారు సైతం సొంత గ్రామాలకు చేరుకుంటారు
- ప్రభుత్వాలు కూడా పండుగ వేళ ప్రత్యేకంగా కానుకలు ఇస్తుంటాయి
- ఆడబిడ్డలకు సర్కార్ రెండు కానుకలను ఇవ్వాలని భావిస్తోంది
- ఇందిరమ్మ చీరల పేరుతో మహిళలకు బతుకమ్మ కానుక ఇవ్వనుంది

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
దసరా అంటే తెలంగాణలో చాలా పెద్ద పండుగ. దసరా సందర్భంగా తెలంగాణలో ఎంతో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తుంటారు. మిగతా పండగల సంగతి ఎలా ఉన్నా సరే దసరాకు మాత్రం ప్రతి ఒక్కరు తమ కుటుంబంతో కలిసుండాలని కోరుకుంటారు. అందుకే ఉద్యోగ, ఉపాధి నిమిత్తం ఎక్కడెక్కడో ఉన్న వారు సైతం సొంత గ్రామాలకు చేరుకుంటారు. కుటుంబంతో కలిసి సంతోషంగా పండుగ చేసుకుంటారు. ఇక దసరా పెద్ద పండుగ కావడంతో ప్రభుత్వాలు కూడా పండుగ వేళ ప్రత్యేకంగా కానుకలు ఇస్తుంటాయి. ఈక్రమంలో తాజాగా బతుకమ్మ పండుగ సందర్భంగా తెలంగాణ ఆడబిడ్డలకు సర్కార్ మంచి బహుమతి అది కూడా రెండు ఇవ్వాలని భావిస్తోంది. తెలంగాణలో దసరా పెద్ద పండుగ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు

... మిగతా 2 లో



# బీఆర్ఎస్‌కు కాళేశ్వరం గండం..!

## ఘోష్ నివేదికపై స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది

- దీంతో ఫామ్ హౌస్‌లో కేసీఆర్‌తో అగ్రనేతలు చర్చించారు
- న్యాయపోరాటం చేయాలని నిర్ణయించుకుని హైకోర్టుకు వెళ్లారు
- ఇప్పుడు సుప్రీంకోర్టుకు వెళ్లే ఆలోచనలో ఉన్నారు నాయుకులు
- రిపోర్టు ఆధారంగా ఎలాంటి చర్యలు నేరుగా తీసుకోవడం కష్టం
- అసెంబ్లీకి ఉండే ఈ హక్కును కోర్టులు కూడా నియంత్రించలేవు
- ఈ విషయం శాసన విషయాల్లో పండిపోయిన కేసీఆర్‌కి తెలియనిదేం కాదు

2 లో

కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ నివేదికపై స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించడంతో ఫామ్ హౌస్‌కు మరోసారి అగ్రనేతలు వెళ్లారు. కేసీఆర్ తో చర్చించారు. కాళేశ్వరం రిపోర్టు ప్రభుత్వానికి అందినప్పటి నుండి..కేసీఆర్ న్యాయనిపుణులు, పార్టీ నేతలతో విస్తృతంగా సంప్రదింపులు జరుపుతూనే ఉన్నారు. చివరికి న్యాయపోరాటం చేయాలని నిర్ణయించుకుని హైకోర్టుకు వెళ్లారు.కానీ వర్కవుట్ కాలేదు. ఇప్పుడు ప్లాన్ బీ పై చర్చిస్తున్నారు. ఏం చేయాలన్న దానిపై కేసీఆర్.. తన అనుభవాన్నంతా ఉపయోగించి.. తదుపరి అడుగులు వేయాలని నిర్ణయించుకున్నారు.

- విశాలభారతి, స్టేట్ బ్యూరో




## టీవీ సీరియళ్లు కుటుంబానికి హానికరం

- టీవీ సీరియళ్లు చూస్తూ కుటుంబాలను ఆడవాళ్లు నిర్లక్ష్యం చేస్తున్నారు
- ఇంట్లో భార్య కనీసం తిండి కూడా పెట్టకుండా గడుపుతున్నారు
- ఇలాంటి ఘనటే ఒకటి మహబూబాబాద్ జిల్లాలో వెలుగు చూసింది
- కోడిపుంజుల తండాలో భార్య, కుమారుడితో కలిసి ఉంటున్నాడు
- ఆకలిగా ఉందని అన్నం పెట్టమనగా దానికే ఆ భార్య కస్సుమంది
- తాను సీరియల్ చూస్తున్నాని ఐపోయాక పెడతానని చెప్పింది
- భర్త మందలించడంతో పురుగు మందు కలుపుకొని తాగేసింది

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
టీవీ సీరియళ్లు చూస్తూ కుటుంబాలను కూడా నిర్లక్ష్యం చేసే ఆడవాళ్లు మన చుట్టూ చాలా మంది కనిపిస్తారు. భర్త ఒళ్లు గుల్ల అయ్యేలా బయట కష్టపడి వస్తే ఇంట్లో భార్య కనీసం తిండి కూడా పెట్టకుండా..టీవీ సీరియస్ చూస్తూ గడుపూతూంటే ఏ భర్తకైనా ఎలా ఉంటుంది ?. అదే కోపంతో కాస్త భర్త కోప్పడితే.. టీవీ సీరియల్స్ చూసి తెచ్చుకున్న జ్ఞానం అంతా చూపించి ఆత్మహత్యా ప్రయత్నాలు చేస్తారు. చివరికి అది ఆ కుటుంబానికి ఎక్కడ లేని విషాదం తెచ్చి పెడుతుంది. ఇలాంటి ఘనటే ఒకటి మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కోడిపుంజుల తండాలో చోటు చేసుకుంది.

కోడిపుంజుల తండాలో భార్య, కుమారుడితో కలిసి ఉంటున్నాడో వ్యక్తి. రోజంతా పొలం పనులు చేసుకుంటూ ఉంటాడు. అయితే అతని భార్య మాత్రం టీవీల్లో సీరియళ్లు చూస్తూ.. అందులో పాత్రలను అనుకరిస్తూ..ఎప్పుడూ అదే ధ్యాసలో ఉంటుంది. ఆ భర్త ఎప్పటికైనా తెలుసుకుంటిందిలే అని తన పని తాను చేసుకుంటున్నాడు. కానీ రెండు రోజుల కిందట పొలం పని నుంచి వచ్చే సరికి.. టీవీ సీరియల్ చూస్తూనే ఉంది భార్య. ఆకలిగా

మిగతా 2 లో

- యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు
- కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని బీఆర్ఎస్ తీవ్ర విమర్శలు చేస్తోంది
- ఎరువుల కోసం క్యూలైన్లలో నిలబడుతూ కష్టాలు బడుతున్నారు
- ప్రభుత్వానికి సిగ్గుచేటని ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శించారు
- రైతన్నలపై పోలీసులు లాఠీలు వేసింది అబద్ధమా అని అన్నారు
- మిస్ వరల్డ్ పోటీలు పేరుతో రెండు నెలలు పాలనను గాలికొదిలేసింది
- యూరియానే బంగారంగా మార్చేశారని ఎద్దేవా చేశారు



## కాంగ్రెస్ పాలనలో బంగారంగా మారిన యూరియా

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణ వ్యాప్తంగా యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని బీఆర్ఎస్ తీవ్ర విమర్శలు చేస్తోంది. రైతులు ఎరువుల కోసం క్యూలైన్లలో నిలబడుతూ, ఆధార్ కార్డులు, పాస్ బుక్కులు, చెప్పులు పెట్టి రాత్రింబవళ్లు కష్టాలు పడుతుంటే, దీనిని ప్రతిపక్షాల దుష్ప్రచారంగా కొట్టిపారేయడం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సిగ్గుచేటని తెలంగాణ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శించారు. "రైతులు యూరియా బస్తాల కోసం అధికారుల

మిగతా 2 లో



## క్రికెట్ బ్యాట్ కోసం హత్య

- కూకట్ పల్లిలో బాలికను హత్య ఘటనలో పోలీసులు అధికారిక ప్రకటన
- డబ్బుల దొంగతనం కోసం ఈ హత్య జరగలేదని వెల్లడించారు
- క్రికెట్ బ్యాట్ కోసమే హత్య జరిగిందని సీపీ అవినాష్ తెలిపారు
- నెల రోజుల ముందే బాలుడు ప్లాన్ చేసుకున్నట్లుగా తెలిపారు
- రెండు కుటుంబాలకు పరిచయాలు ఉన్నాయని పేర్కొన్నారు
- ఇరువురి ఇళ్లల్లో ఏవైనా వేడుకలు జరిగితే వచ్చిపోతూంటారు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
హైదరాబాద్ కూకట్ పల్లిలో బాలికను హత్య చేసిన బాలుడి ఘటనలో పోలీసులు అధికారిక ప్రకటన చేశారు. ప్రచారం జరుగుతున్నట్లుగా డబ్బుల దొంగతనం కోసం ఈ హత్య జరగలేదని.. క్రికెట్ బ్యాట్ కోసమే హత్య జరిగిందని సీపీ అవినాష్ మహంతి తెలిపారు. బాలుడే హత్య చేశాడని అన్ని ఆధారాలు ఉన్నాయని.. దొంగతనం కోసం నెల రోజుల ముందే బాలుడు ప్లాన్ చేసుకున్నట్లుగా తెలిపారు. బాలిక హత్యకు వాడిన కత్తిని కూడా స్వాధీనం చేసుకున్నమని పోలీసులు తెలిపారు.

రెండు కుటుంబాలకు పరిచయాలు ఉన్నాయి. ఇరువురి ఇళ్లల్లో ఏవైనా వేడుకలు జరిగితే వచ్చిపోతూంటారు. గత ఏడాది సహస్ర బర్త్ డే వేడుకలకూ ఆ బాలుడు వెళ్లాడు. సహస్ర తమ్ముడితోనూ నిందితుడు స్నేహంగానే ఉంటూ ఇద్దరూ క్రికెట్ ఆడేవారు. సహస్ర తమ్ముడి వద్ద క్రికెట్ బ్యాట్ ఉంది. అది ఇవ్వాలని అడిగినా ఎప్పుడూ ఇవ్వకపోవడంతో దాన్ని గొందతనం చేయాలని అనుకున్నాడు. ఓటీటీలు ఎక్కువగా చూసే అలవాటు ఉన్న బాలుడు.. దొంగతనం చేయడానికి ప్రణాళిక వేసుకున్నాడు. నెల రోజుల పాటు ఇందు కోసం పరిస్థితులు గమనిస్తూ

మిగతా 2 లో



# బీఆర్ఎస్‌కు కాళేశ్వరం గండం..!

**సుప్రీంకోర్టుకు వెళ్లే ఆలోచన...**

హైకోర్టులో ఎదురు దెబ్బ తగలడంతో ఇప్పుడు సుప్రీంకోర్టుకు వెళ్లే ఆలోచనలో ఉన్నారు. అయితే అక్కడ కూడా ఇలాంటి తీర్పే వస్తే.. వెళ్లి వెళ్లి ప్రభుత్వం నోట్లో చిక్కినట్లు అవుతుందన్న ఆందోళన ఉంది. కాళేశ్వరం కమిషన్ రిపోర్టు ఆధారంగా అసెంబ్లీ ఎలాంటి చర్యలు నేరుగా తీసుకోవడం కష్టం. కానీ సిట్ ఏర్పాటు చేయడం లేదా.. ప్రత్యేక దర్యాప్తునకు ఆదేశించడం వంటివి చేయవచ్చు. అసెంబ్లీకి ఉండే ఈ హక్కును కోర్టులు కూడా నియంత్రించలేవు. ఈ విషయం శాసన విషయాల్లో పండిపోయిన కేసీఆర్ వంటి వారికి తెలియనిదేం కాదు. కానీ ఆ రిపోర్టుపై చర్యలపై కనీసం స్టే వచ్చేలా చేసుకుంటే.. మంచిదని గట్టిగా నమ్ముతున్నారు.

**మొత్తం రిపోర్టు బయటపెడితే విస్తృత చర్చ...**

అసెంబ్లీలో కాళేశ్వరం కమిషన్ రిపోర్టును బయట పెట్టాలని రేవంత్ నిర్ణయించారు. అప్పుడు దానిపై జరిగే చర్చ చాలా ఎక్కువగా ఉంటుంది. నిబంధనలకు విరుద్ధంగా.. కనీసం కేబినెట్ అనుమతి లేకుండా.. నిపుణుల సూచనలు పట్టించుకోకుండా కేసీఆరే ఏకపక్షంగా బ్యారేజీల నిర్మాణ ప్రాంతాలను ఖరారు చేశారని బయటపడుతుంది. అలాగే నిధుల దుర్వినియోగంపైనా .. ప్రజల్లో విస్తృత చర్చకు పెట్టేందుకు కాంగ్రెస్ నేతలు సిద్ధంగా ఉంటారు. ఇదే బీఆర్ఎస్ పార్టీ పెద్దల్ని ఆందోళనకు గురి చేస్తోంది. తాము ఇప్పటి వరకూ ఆ ప్రాజెక్టును తెలంగాణకు వరప్రదాయనిగా చెబుతూ వస్తున్నామని .. కానీ దాని వల్ల ఉపయోగం లేదన్న అభిప్రాయం ప్రజల్లోకి వెళ్తే సమస్యలు వస్తాయని అనుకుంటున్నారు.



**ఎజెండా తమ సమస్యలే తప్ప.. ప్రజాసమస్యలు కాదు...**

భారత రాష్ట్ర సమితి ప్రతిపక్ష పార్టీగా ఉన్నప్పటికీ.. ప్రజల కోసం చేపడుతున్న కార్యక్రమాలు ఏవీ లేవు. తమ సొంత సమస్యలపై పోరాటంలోనే వారు మునిగి తేలుతున్నారు. రేవంత్ రెడ్డి పక్కా ట్రాప్ విధించారు. రైతులకు యూరియా సమస్య వెంటాడుతున్నా ప్రణాళికాబద్ధంగా ఓ ఉద్యమాన్ని నిర్మించలేకపోయారు. ఇదొక్కటే కాదు చాలా ప్రజా సమస్యలపై స్పందించేంత తీరిక వారికి ఉండటం లేదు. వారి సమస్యలే వారికి ఇప్పుడు రాజకీయ అవసరం.. అవే ప్రజా సమస్యలు అనుకోవాల్సి వస్తోంది.

# మహిళలకు ఇందిరమ్మ చీరలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రత్యేక కానుక ఇచ్చేందుకు రెడీ అవుతోంది. అదే ఇందిరమ్మ చీరలు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం బతుకమ్మ చీరల పేరుతో వీటిని పంపిణీ చేసేది. ఈసారి కాంగ్రెస్ గవర్నమెంట్ ఇందిరమ్మ చీరల పేరుతో మహిళలకు బతుకమ్మ కానుక ఇవ్వనుంది. దీనిలో భాగంగా ప్రభుత్వం మహిళా పొదుపు సంఘాలకు అందించే 'ఇందిరమ్మ' చీరల ఉత్పత్తిని వేగవంతం చేసింది. పొదుపు సంఘాల్లోని మహిళలకు ఒక్కొక్కరికి రెండు చీరలను ఉచితంగా పండుగ కానుకగా ఇచ్చేందుకు రేవంత్ సర్కార్ రెడీ అవుతోంది. ఇందుకోసం సిరిసిల్ల నేతన్నలకు సర్కార్ ఆర్డర్ ఇచ్చింది. మహిళలకు పంపిణీ చేయడం కోసం 65 లక్షల చీరల తయారీకి ఆదేశించింది. ఇందుకు గాను 2 విడతల్లో 9 కోట్ల మీటర్ల వస్త్రం అందించింది.

సిరిసిల్ల పట్టణంలో నేత కార్మికులు అధికంగా ఉంటారు. ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ.. వీరికి సంవత్సరం అంతా ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చింది. దీనిలో భాగంగా ఫిబ్రవరిలోనే 'ఇందిరా మహిళా శక్తి' స్కీమ్ లో భాగంగా చీరలు తయారు చేసేందుకు ఆర్డర్ ఇచ్చింది. ఇందుకోసం రూ.318 కోట్లు కేటాయించింది. కూలీ ఖరారు అనంతరం.. ఏప్రిల్ నుంచి ఇందిరమ్మ చీరలు ఉత్పత్తిలో వేగం పెరిగింది. ఈ పథకం ద్వారా సుమారు 6 వేల మంది కార్మికులు నెలకు 20 వేల రూపాయల చొప్పున సంపాదించుకుంటూ ఉపాధి పొందుతున్నారు.

ఇప్పటికే నేతన్నలు సుమారు 30 లక్షల చీరలు ఉత్పత్తి చేశారు. ఈ పనిని చేనేత జౌళి శాఖ కమిషనర్ శైలజా రామయ్యార్ పర్యవేక్షిస్తున్నారు. మంచి మన్నికైన బట్టతోనే ఈ చీరలను తయారు చేస్తున్నామని అధికారులు తెలిపారు. గతంలో బీఆర్ఎస్ హయాంలో పంపిణీ చేసిన బతుకమ్మ చీరలను నాసిరకం పాలిస్టర్ క్లాత్‌తో ఉత్పత్తి చేశారనే ఆరోపణలు వచ్చాయి. వీటిని దృష్టిలో పెట్టుకుని తెలంగాణ ప్రభుత్వం నాణ్యమైన చీరలను ఉత్పత్తి చేస్తోంది. ఒక్కో చీర ధర 800 రూపాయలు పలుకుతుందని అధికారులు అంటున్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులకు రెండు చీరలు పంపిణీ చేయనున్నారు.

# టీవీ సీరియళ్లు కుటుంబానికి హానికరం

(మొదటి పేజీ తరువాయి)

ఉందని అన్నం పెట్టమని అడిగాడు. దానికే ఆ భార్య కస్సుమంది. తాను సీరియల్ చూస్తున్నాని ఐపోయాక పెడతానని చెప్పింది. అసలే ఆకలి మీద ఉన్న ఆ భర్తకు పిచ్చి కోపం వచ్చింది. అయినా తమాయించుకుని.. ఇదేం పని అని మందలించాడు.

టీవీ సీరియళ్లలో వచ్చే కుట్రలు, కుతంత్రాలు.. భార్యభర్తల మధ్య ఈగోలు.. భర్తల్ని ఎలా బెదిరించాలో సీరియళ్లలో వచ్చే ప్రణాళికలు ఎన్నో చూసిన ఆమె.. అలా చేయవచ్చని అనుకుంది . భర్త మందలించాడని అలిగినట్లుగా వ్యవహిరంచి..ఇంట్లోకి వెళ్లి తలుపు వేసుకుంది. పొలానికి వాడి పడేసిన పురుగు మందు డబ్బాలో అడుగున కొద్దిగా పురుగుమందు ఉంటే..అందలో నీళ్లు కలపులుని తాగేసింది. తాను తాగడమే కాదు.. తన కుమారుడికీ తాగించింది. కాసేపటికి ఇద్దరికీ వాంతులవుతూండటంతో భర్తకు అసలు విషయం చెప్పింది.దాంతో ఆ భర్త హుటాహుటిన ఇద్దరినీ ఆస్పత్రికి తరలించాడు.

ఆమె పరిస్థితి బాగుంది కానీ.. వారి కుమారుడు పరిస్థితి మాత్రం విషమంగా మారింది.



క్షణికావేశం.. జీవితంలో ఏ విలువా లేని సీరియల్స్ కోసం.. భర్తను నిర్లక్ష్యం చేయడమే కాకుండా.. భర్తను బెదిరించేందుకు ఆత్మహత్య నాటకం ఆడి.. సీరియల్ తరహాలో పెద్ద డ్రామా క్రియేట్ చేయాలనుకుంది ఆ భార్య. కానీ జరుగుతోంది మాత్రం వేరు. ఇప్పుడు ఈ సీరియల్ పిచ్చి ఆ కుటుంబాన్ని పెను విషాదంలోకి నెట్టేలా మారింది. ఆ భర్త.. తన భార్య చేసిన పనికి కన్నీరుమున్నీరవుతున్నాడు. కుటుంబాలు ఎందుకు నాశనం అవుతాయంటే.. ఇలా మంచీ చెడ్డా తెలియకుండా.. వ్యవహరించే భాగస్వాములతోనే. సీరియళ్లలో అన్నీ కుట్రలు, కుతంత్రాలు, కుటుంబ గొడవలతోనే నడుస్తూంటాయి. వాటిని చూసి ఇలాంటి మహిళలు ప్రభావితమవుతూ ఉంటారు.

# వెంకంపాడు గ్రామ వాసికి డాక్టరేట్

**డోర్నకల్, విశాలభారతి:**

ఇస్రో చైర్మన్ డా.నారాయణన్, ఓయూ వీసీ యం. కుమార్ చేతుల మీదుగా పీహెచ్డీ పట్టాను వెంకంపడు వాసి డా. తప్పట్ల నరేందర్ అందు కున్నారు. మంగళవారం, తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరైన 84వ ఓయూ స్నాతకోత్సవం సందర్భంగా ప్రతిష్టాత్మక ఉస్మానియా యూనివర్సిటీ వృక్షశాస్త్రం శాఖ లో తెలంగాణ రాష్ట్రంలోని పవిత్ర వనాలలో మొక్కల వైవిధ్యం మరియు పరిరక్షణ పద్ధతుల అధ్యయనాలు అనే అంశం పై సహాయ ఆచార్యు లు డా.వెంకటరమణ పర్యవేక్షణలో చేసిన పరిశోధనకుగానూ ఉస్మానియా యూనివర్సిటీ పరీక్షల విభాగం డాక్టరేట్ అందజేసింది. పరిశోధన సమయంలో పలు జాతీయ, అంతర్జాతీయ సదస్సు లలో పాల్గొని పరిశోధన పాత్రలు సమర్పించారు.

మరిపెడ మండలం వెంకంపాడు గ్రామ వాసి తప్పట్ల ఇద్దమ్మ మైసయ్య (లేట్) కుమారుడు తప్పట్ల నరేందర్ (పదవ సంతానం, చిన్న కుమారు) 1 నుండి 5వ తరగతి వరకు వెంకంపాడు ప్రాథమిక పాఠశాలలో, 6 నుండి 7 వరకు సీతారాంపురంబి బంగ్లా, ఉన్నత పాఠశాల, 8 నుండి 10వరకు జడ్.పి.హెచ్.ఎస్ నరసింహుల పేట లో విద్యాభ్యాసం పూర్తి చేశారు. తర్వాత సూర్యాపేట లో ఇంటర్, పాల్వంచ లో డిగ్రీ పూర్తి చేసి, ఉస్మానియా యూనివర్సిటీ పీజీ సెంటర్ వనపర్తి లో పీజీ , తాజాగా ఉస్మానియా యూనివర్సిటీలో పిహెచ్డి పూర్తి చేశారు. విద్యాభ్యాసం మొత్తం ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టల్ లోనే గడిచిపోయింది. అంతేకాకుండా పీజీ చదువుతున్న సమయంలో లో తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు.



# క్రికెట్ బ్యాట్ కోసం హత్య

(మొదటి పేజీ తరువాయి)

వస్తున్నాడు.

టీటీలో క్రైమ్ థ్రిల్లర్ చూసే అలవాటు ఉన్న బాలుడు.. దొంగతనం ఎలా చేయాలో బాలుడు ముందుగానే స్లిప్‌లో రాసుకున్నాడు. చివరిలో మిషన్ డన్ అని కూడా స్లిప్‌లో రాసుకున్నాడు. సహస్ర ఇంట్లో అందరూ పనులకు వెళ్లారని తెలుసుకున్న బ్యాట్ దొంగతనం కోసం సహస్ర ఇంటికి వెళ్లాడు. కిచెన్ లో ఉన్న బ్యాట్ తీసుకుని వెళ్తుంటే సహస్ర గుర్తించి చొక్కా పట్టుకుంది. ఆపై బాలికను తోసేసి కళ్లుమూసి విచక్షణ రహితంగా కత్తితో పొడిచాడని పోలీసులు తెలిపారు.

సహస్ర హత్య తరువాత బాలుడు తల్లికి కూడా అనుమానం వచ్చింది. ఆ విషయాన్ని బాలుడ్ని కూడా అడిగింది. అయితే తాను చంపలేదని.. కానీ నువ్వే నన్ను పట్టించేలా ఉన్నావ్ అని తల్లిపై తిరగబడినట్లుగా పోలీసులు చెప్పారు. పోలీసులకు బాలుడుపై ముందే అనుమానం వచ్చిందని.. ప్రాసెస్ ప్రకారం విచారిస్తూ వచ్చే సరికి ఆలస్యం అయింది. వేరే వారు కూడా గోడ వద్ద బాలుడు తచ్చాడుతూ ఉన్న విషయాన్ని చూసి మాకు చెప్పారని పోలీసులు ప్రకటిచంర్రు. మర్డర్ తరువాత బాలుడు షర్ట్ కు రక్తం మరకలు అంటుకున్నాయని.. దండెం మీద ఆరేసిన షర్టును అడ్డుపెట్టుకొని ఇంట్లోకి వెళ్లి స్నానం చేశాడన్నారు.

బాలుడు రెండు నెలల కిందట ఓ స్మార్ట్ ఫోన్ కొన్నాడని.. అతి ఎక్కడి నుంచి వచ్చిందో ఆరా తీస్తున్నామన్నారు. బాలుడి ఇంట్లో కూడా ఫోన్ కొనేందుకు డబ్బులు ఇవ్వలేదని.. దాన్ని బట్టి ఇతర నేరాలు లు ఇంకేమైనా చేశాడా అనే విషయంపై విచారణ చేస్తున్నామని సీపీ మహంతి తెలిపారు. ఓ చిన్న బ్యాట్ కోసం ఏ మాత్రం సంకోచించకుండా బాలిక ప్రాణాలు తీసిన బాలుడి ఉదంతం అందర్నీ షాక్‌కు గురి చేసింది. అయితే ఈ హత్య కేసులో ఆ బాలుడే కాదు.. అతని తల్లిదండ్రుల పాత్ర కూడా ఉందని..వారిపై కూడా కేసులు నమోదుచేయాలని సహస్ర తల్లిదండ్రులు డిమాండ్ చేస్తూ పోలీస్ స్టేషన్ ముందు ధర్నా చేశారు.



# కాంగ్రెస్ పాలనలో బంగారంగా మారిన యూరియా

- **యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు**
- **కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని బీఆర్ఎస్ తీవ్ర విమర్శలు చేస్తోంది**
- **ఎరువుల కోసం క్యూలైన్లలో నిలబడుతూ కష్టాలు బడుతున్నారు**

(మొదటి పేజీ తరువాయి)

కాళ్లు పట్టుకొని వేడుకోవడం అబద్ధమా? అన్నం పెట్టే రైతన్నలపై పోలీసులు లాఠీలు వేసింది అబద్ధమా?". రైతుల ఆవేదనను సీరియస్‌గా తీసుకోకుండా పాలనను నిర్లక్ష్యం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇది తగునా" అని హరీష్ రావు ప్రశ్నించారు.

**రేవంత్ రెడ్డి హామీలన్నీ 'బూటకపు వాగ్దానాలు'...**

రైతుల సమస్యలపై దృష్టి పెట్టకుండా, తెలంగాణ ప్రభుత్వం మిస్ వరల్డ్ పోటీలు పేరుతో రెండు నెలలు పాలనను గాలికొదిలేసిందని హరీష్ రావు మండిపడ్డారు. తులం బంగారం ఇస్తామంటూ ఎన్నికల ప్రచారం సమయంలో ప్రగల్భాలు పలికిన ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి, యూరియానే బంగారంగా మార్చేశారని ఎద్దేవా చేశారు. ఓవైపు గ్రామాల్లో మద్యం వరదలా పారిస్తూనే, రైతులకు కావలసిన యూరియా మాత్రం అందుబాటులో ఉంచలేకపోయారని.. పరిపాలన చేయడం అంత ఈజీ కాదని రేవంత్ నిరూపించాడు" అని హరీష్ రావు వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

**రైతు సంక్షేమంలో కాంగ్రెస్ సర్కార్ వైఫల్యం...**

హరీష్ రావు ఇంకా ఏమన్నారంటే.. తెలంగాణ ప్రభుత్వం పలు అంశాల్లో ఫెయిల్ అయిందని మండిపడ్డారు. వాటిలో సాగు నీళ్లు ఇవ్వడంలో ఫెయిల్, పంట కొనుగోళ్లలో ఫెయిల్, 500 బోనస్ హామీలో ఫెయిల్, రైతు భరోసాలో ఫెయిల్, రుణమాఫీలో ఫెయిల్, చివరకు యూరియా సరఫరాలో కూడా ఫెయిల్.. అని ఒక్కొక్కటిగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపారు.

'తొమ్మిదిన్నరేళ్ల కేసీఆర్ బిఆర్ఎస్ పాలనలో ఒక్కసారైనా యూరియా కొరత రాలేదు. మా హయాంలో రైతులు రోడ్డెక్కాల్సిన పరిస్థితి ఎప్పుడూ తలెత్తలేదు. కానీ ఇప్పుడు రైతులను కాళ్లు పట్టుకునే దుస్థితికి తీసుకొచ్చిన కాంగ్రెస్ సర్కార్ రైతాంగానికి క్షమాపణలు చెప్పాలి. తక్షణం రైతులకు ఎరువుల సమస్యపై సమీక్ష నిర్వహించి, రాష్ట్రంలోని అన్నదాతలకు కావలసిన యూరియాను సరఫరా చేయాలని' బిఆర్ఎస్ నేత హరీష్ రావు డిమాండ్ చేశారు.

# ప్రభుత్వాలను అస్థిర పరచడమే 130 సవరణ బిల్లు

## రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.నాగయ్య

**తొర్రూరు, విశాలభారతి:**

ప్రజా ప్రయోజనాల సంక్షేమం-సుపరిపాలన పేరుతో ప్రవేశపెట్టిన రాజ్యాంగ బిల్లు-2025 (130 వ సవరణ బిల్లు) ను ప్రతి పక్షాల నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వాలను అస్థిర పరిచేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లు ను తీసుకు వచ్చిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.నాగయ్య అన్నారు. తొర్రూరు పట్టణంలోని తిరుమల ఫంక్షన్ హాల్ లో 2 రోజుల పాటు నిర్వహిస్తున్న సిపిఎం జిల్లా రాజకీయ శిక్షణ తరగతులకు రెండవ రోజు హాజరైన నాగయ్య శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.భారత దేశ ఫెడరల్ వ్యవస్థను దెబ్బ తీసేందుకు ఉద్దేశించిన నిరంకుశ చట్టాన్ని బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిందే తప్ప,అవినీతి ని అంతమొందించడానికి కాదని ఘాటుగా విమర్శించారు.ప్రతిపక్షా నేతలపై కేంద్ర దర్యాప్తు సంస్థలను ప్రయోగిస్తున్న ఈ ప్రతీకార రాజకీయ శకంలో ఈ బిల్లు కచ్చితంగా రాజకీయ ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకోవడానికి, ప్రజాస్వామ్య ప్రమాణాలు పడిపోవడానికి ఉపయోగపడుతుందని స్పష్టం చేశారు.పెట్టుబడి దారుల అండతో మూడవ సారి అధికారంలోకి వచ్చిన బిజెపి పార్టీ కర్రె గుట్టలో విలువైన ఖనిజాలను కార్పోరేట్ సంస్థ లకు దాచిపెట్టడానికే ఆదివాసులకు అండగా ఉండి పోరాడుతున్న మావోయిస్టు లను లక్ష్యం గా చేసుకుని బూటకపు ఎన్ కౌంటర్ లతో వందలాదిమంది ని చంపారని ఆవేదన వెలిబుచ్చారు. ప్రతి పక్ష పార్టీ లపై కక్ష్య సాధింపు చర్యలు మానుకోని దేశ అభివృద్ధి పై దృష్టి పెట్టాలని కేంద్ర ప్రభుత్వానికి హితవు పలికారు.అనంతరం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న ప్రిన్సిపాల్ గా వ్యవహరించిన రెండవ రోజు శిక్షణ తరగతులలో ముగింపు సందర్భంగా జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పార్టీ శ్రేణులు క్షేత్ర స్థాయిలో సర్వే చేసి పోరాటాలు చేయాలని, శాఖలలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలను ఘనంగా నిర్వహించి, నాటి పోరాటంలో కమ్యూనిస్టు లు చేసిన పోరాటాలను వివరించాలని చెప్పారు. ముందుగా సిపిఐ పార్టీ మాజీ జాతీయ కార్యదర్శి సురవరం సుధాకరరెడ్డి మృతి పట్ల శిక్షణ తరగతులలో రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న, కుంట ఉపేందర్ ,ఆకుల రాజు, జిల్లా కమిటి సభ్యులు బొల్లం అశోక్, తొర్రూరు మండల కార్యదర్శి ఎండి యాకూబ్, మండల కమిటీ సభ్యులు సోమిరెడ్డి, మార్క సాంబయ్య, బొల్లం మమత, కొమ్మనబోయిన యాకయ్య, ధరావత్ యాకయ్య, గుద్దేటి సాయి మల్లు, దొనకా దర్గయ్య, ఉమ్మగాని యాకయ్య, జితేందర్ రెడ్డి, గజ్జి రామ్మూర్తి, ఎండి నజీర్, అఫ్జల్ బీ, దొమ్మటి సోమయ్య, శైలజ, శంకర్, తిమిడి రవి, తదితరులు పాల్గొన్నారు.

# సుధాకర్ రెడ్డి మృతి సిపిఐ పార్టీకి తీరని లోటు

**తొర్రూరు, విశాలభారతి:**



సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం సిపిఐ పార్టీ కి తీరని లోటు అని ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు ఓమ బిక్షపతి అన్నారు. సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్ మాట్లాడుతూ.. మండల కేంద్రం లోని పార్టీ కార్యాలయం ముందు కామ్రేడ్ సుధాకర్ రెడ్డి, సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కామ్రేడ్ సుధాకర్ రెడ్డి సమాజంలో పేదలు,కార్మికులు,రైతులు, గిరిజనులు,వెనుకబడిన వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించడం తో పాటు, చట్ట సభలలో పోరాడినారని, వారు అన్నారు. విద్యుత్ చార్జీలు పెంపు, రైతు సంక్షోభం, కార్మికుల హక్కులు, వ్యక్తుల ఆర్థిక, సామాజిక హక్కుల రక్షణకు ఆయన జీవితం మొత్తం పోరాటం సాగించారని వారు అన్నారు. ముఖ్యంగా, 21 ఏళ్లకు ఓటు హక్కు ఉండేది దేశంలో రెండు దశాబ్దాల పాటు ఆయన 18 ఏళ్లకు ఓటు హక్కు కల్పించే విషయం తో పాటు,నిరుద్యోగ సమస్య నిర్మూలించి అర్హులు అందరికి ఉద్యోగాలు ఇవ్వాలని, చేసిన ఉద్యమంలో కీలకంగా నిలిచి, యువజన, విద్యార్థుల రాజకీయ హక్కులకు గట్టిగా నిలిచారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శిలు పేర బోయిన కిరణ్ కుమార్, గణపురం లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి ముద్రబోయిన వెంకన్న, రైతు సంఘం నాయకులు కోటగిరి యకాంతం ,గ్రామ శాఖ కార్యదర్శిలు మందపురి శ్యామ్, అజ్మీర వీరన్న, యువజన నాయకులు క్రాంతి కుమార్, కుమారస్వామి, వెంకన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రజక సంఘం భవన నిర్మాణ పనులు ప్రారంభం



**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

హయత్ నగర్ పాత గ్రామంలోని వార్డ్ కార్యాలయం సమీపంలో దాదాపు 30 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న రజక భవన నిర్మాణ పనులను శనివారం హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఇచ్చిన హామీ మేరకు హయత్ నగర్ పాత గ్రామంలో రజక భవనం ఏర్పాటు చేయడం జరుగుతుందని, అందులో భాగంగా శనివారం బోర్ వెయ్యడం జరుగుతుందని, గత నాలుగున్నర సంవత్సరాలుగా హామీలకు అనుగుణంగా డివిజన్ అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు , అతి త్వరలోనే అనుమగల్ లో ఉన్నటువంటి అభ్యుదయ యువజన సంఘం భవన నిర్మాణ పనులు కూడా ప్రారంభం కావడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఇ హేము నాయక్, వర్క్ ఇన్స్పెక్టర్ సురేష్, రజక సంఘం సంక్షేమ సంఘం సభ్యులు బండారి రవీందర్, బండారి హరీష్, బండారి ప్రవీణ్, బండారి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారులతో కమిషనర్ సమీక్ష

**రాజేంద్ర నగర్, విశాలభారతి:**




అధికారులతో బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర సమీక్ష నిర్వహించారు. కౌన్సిల్ హాల్ లో అయన హెచ్ఎం డబ్ల్యూఎస్ అండ్ ఎస్ బి, విద్యుత్, దేవాదాయ, రెవెన్యూ, పోలీస్, ట్రాఫిక్ పోలీస్, నీటిపారుదలశాఖ అధికారులతో కలిసి గణేష్ నవరాత్రుల ఏర్పాట్లపై సూచనలు చేశారు. పీరంచెరువు, కిస్మత్ పూర్ బ్రిడ్జి వద్ద నిమర్జనం ఏర్పాట్లు పై సమీక్షించారు. మున్సిపల్ అధికారులతో 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక, ఇందిరమ్మ ఇండ్లు రీవెరైఫికేషన్, నూతన రేషన్ కార్డుల ఎంక్వరీ, రుతుపవన అత్యవసర బృందం, కార్యచరణ ప్రణాళిక వివిధ వార్డులలో పారిశుద్ధ్య పనులు నిర్వహణ, ట్రేడ్ లైసెన్స్, జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీ, భవన నిర్మాణ అనుమతులు, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు విడుదల, అక్రమ నిర్మాణల పై చర్యలు, అద్వర్ టైస్మెంట్ పన్నుల వసూలు, కోర్టు కేసులు, నూతన సంఘాల ఏర్పాటు, లక్ష్యాల సాధన, స్ట్రీట్ వెండర్స్ జోన్స్ విధానం, భువన్ జియో ట్యాగింగ్, ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్స్, ఆన్-అస్సెస్డ్, అండర్ అస్సెస్డ్ పన్ను విధింపు, ఇంజినీరింగ్ విభాగంలో వివిధ వార్డులలో అభివృద్ధి పనుల పురోగతి, నూతన పనుల ప్రారంభం, వీధి దీపాల నిర్వహణ, వన మహోత్సవ లక్ష్యసాధన, మొక్కలు నాటి వాటి సంరక్షనపై సమీక్ష చేసి పలు ఆదేశాలు జారీ చేశారు.

# సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా సుధాకర్ రెడ్డి

**మహబూబాబాద్, విశాలభారతి:**



మేడ్చల్ జిల్లా గాజుల రామారంలోఈ నెల 20నుండి 22వరకు సిపిఐ రాష్ట్ర వ4వ మహాసభలు జరగగా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా నల్లు సుధాకర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కురవి మండల%శీ% అయ్యగారిపల్లి గ్రామానికి చెందిన ఈయన పార్టీ కుటుంబం నుండి సిపిఐ లో చేరి ఉమ్మడి వరంగల్హొ జిల్లాలో యువజన, రైతు సంఘాల లో పనిచేసి,పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులుగా తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారు కురవి మండల కార్యదర్శిగా, నియోజక వర్గ కార్యదర్శిగా హొ అనేక ఉద్యమాలునడిపి, పార్టీనీ క్రియాశీలకంగా తీర్చిదిద్దారు. ఇటీవల మిత్ర ధర్మంగా ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ ఆత్మ కమిటీ చైర్మన్ గా నియమించారు. ఈక్రమం నాల్గో సారి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నిక కావడం పట్ల పార్టీ శ్రేణులలో హర్షతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ నాయకత్వం నాపై ఉంచిన బాధ్యతను వమ్ము చేయకుండా, అన్ని మండలలోపార్టీని బలోపేతం చేస్తూ, పార్టీ ప్రతిష్ట పెంచ డానికి కృషి చేస్తానని అన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం
24.08.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





# నకిలీ విలేకరులకు చెంపపెట్టు

## బెదిరింపులకు పాల్పడుతున్న శ్యామ్, విజేందర్ లకు రిమాండ్

**తొర్రూరు, విశాలభారతి:**
విలేకరి,ప్రజా సంఘాల నేతల ముసుగుతో అడ్డగోలుగా వసూళ్లకు పాల్పడుతున్న ఇరువురిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించిన ఘటన డివిజన్ కేంద్రంలో చోటుచేసుకుంది. తొర్రూరు ఎస్సై జి. ఉపేందర్ తెలిపిన వివరాల మేరకు పెద్ద వంగరం మండలం కొరిపల్లి గ్రామానికి చెందిన వెలిశాల శ్యామ్, దంతాలపల్లి మండలం వేములపల్లి కి చెందిన పంతం విజేందర్ లు ఈజీ మనీకి అలవాటు పడి జట్టుగా ఏర్పడి దందాలకు తెర తీశారు. విలేకరులమని, ప్రజా సంఘాల నేతలమని చెప్పుకుంటూ పేరు మోసిన, కాసింత కాసులు సంపాదించుకున్న వారిని టార్గెట్ గా చేసుకొని బెదిరింపులకు పాల్పడుతున్నారు. తాజాగా మార్వాడి గో బ్యాక్ ఉద్యమం పేరిట స్థానిక విద్యాసంస్థల్లో డబ్బుల వసూళ్లకు తెర తీశారు. ఈ క్రమంలో తొర్రూరులోని అభ్యాస పాఠశాల కరస్పాండెంట్ కేతిరెడ్డి నరేష్ రెడ్డిని డబ్బుల కోసం బెదిరించి కొంత మొత్తం వసూలు చేశారు. దానితో సంతృప్తి చెందకుండా పట్టణంలోని సిద్ధార్థ హై స్కూల్, వికాస్ హై స్కూల్ , రత్న స్కూల్, సెయింట్ సేవియో, నలంద, లిటిల్ ఫ్లవర్ పాఠశాలల నిర్వాహకులను బెదిరించి డబ్బులు వసూలు చేశారు. డబ్బులు ఇవ్వకుంటే మీ పాఠశాలలను మూసి వేయించే అంతవరకు నిద్రపోమని బెదిరించారు. దీంతో హతాశులైన పాఠశాలల నిర్వహకులు పోలీసులను ఆశ్రయించారు. అభ్యాస పాఠశాల కరస్పాండెంట్ నరేష్ రెడ్డి పిర్యాదు మేరకు ఇరువురిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు.



# దేవరుప్పుల మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పులిగిల్ల అఖిల్

**దేవరుప్పుల, విశాలభారతి:**
అప్పిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు పులిగిల్ల అఖిల్ కాంగ్రెస్ పార్టీ దేవరుప్పుల మండల యూత్ ప్రధాన కార్యదర్శిగా నియామకమయ్యాడని మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డికి,టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీరెడ్డికి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ కి ధన్యవాదాలు తెలిపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పులిగిల్ల అఖిల్ తెలిపారు.



# సీజనల్ వ్యాధులు అరికట్టేందుకు కృషి చేయాలి

**తొర్రూరు, విశాలభారతి:**
సీజనల్ వ్యాధులు అరికట్టేందుకు వైద్య, ఆరోగ్య సిబ్బంది కృషి చేయాలని మాల మహానాడు యువజన విభాగం జిల్లా నాయకులు రాకేష్ యనమల, గిరిజన నాయకులు భూక్యా అరుణ్ లు కోరారు. తొర్రూర్ జిల్లా కేంద్రంలోని వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో డీఎంహెచ్వో భూక్యా రవి రాథోడ్ ను నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. వర్షాకాలంలో గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని, ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, మందులు అందించాలని వైద్యాధికారిని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలంలో ఏ ఏ జాగ్రత్తలు పాటించాలో గ్రామీణులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, దానికి ఆరోగ్య సిబ్బంది చొరవ చూపాలన్నారు. దోమ కాటు వల్ల డెంగ్యూ, విష జ్వరాలు వస్తున్నాయని, వాటిని అరికట్టేందుకు ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. వైద్య ఆరోగ్య సిబ్బంది చేపట్టే క్యాంపులకు యువజన విభాగాల నుండి సహకారం అందిస్తామని తెలిపారు. ఆరోగ్యహితమైన గ్రామాలను ఏర్పాటు చేసేందుకు అందరి సహకారం అవసరమని కోరారు.



# అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**తొర్రూరు, విశాలభారతి:**
అంగన్వాడి కేంద్రాలను గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని ఏసిడిపిఓ విజయలక్ష్మి కోరారు. మండలంలోని అమ్మాపురం అంగన్వాడి సెంటర్ లో సామాజిక వేడుకలో భాగంగా శుక్రవారం చిన్నారులకు అక్షరభ్యాస కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో ప్రభుత్వం పంపిణీ చేసే సరుకులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బిడ్డ పుట్టగానే మురుపాలు పట్టించాలని,ఆరు నెలలు తల్లిపాలు సజీవ పౌష్టిక ఆహారంగా పరిగణించబడతాయని అన్నారు. గర్భిణీలు, బాలింతలు ఆకుకూర పాలు గుడ్లు మాంసం ఎక్కువ తీసుకోవాలని దీనివల్ల తల్లి శిశువు ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. అంగన్వాడి సెంటర్ లలో ప్రభుత్వం పంపిణీ చేసే పౌష్టికాహారాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎస్.కె గౌసియా, అంగన్వాడి టీచర్లు,ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎడ్ల పొలాల అమావాస్య



**ఆర్మూర్, విశాలభారతి:**
ఎడ్ల పొలాల అమావాస్యను ఆర్మూర్ నియోజకవర్గంలో రైతులు ఎడ్ల పొలాల అమావాస్య పండుగను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బసవన్నలను ఉదయం అందంగా ముస్తాబు చేసి అలంకరించారు. పిండివంటలతో నైవేద్యం చేసి సమర్పించారు. డప్పు చప్పులతో ఊరేగింపుగా హనుమాన్ ఆలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయించారు. పాడి పంటలు బాగుండాలని రైతులు మొక్కులు చెల్లించారు.

# మార్వాడీలు పల్లెల్లోకి చొరబడి ఉపాధిని కొల్లగొడుతుండ్రు



## చౌటుప్పల్ క్లాత్ అసోసియేషన్ అధ్యక్షులు కర్నాటి శ్యామ్

**చౌటుప్పల్, విశాలభారతి:**
మన ఊరు మన వ్యాపారం మార్వాడీ గో బ్యాక్ అంటూ చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో వ్యాపారుల నిరసన ర్యాలీ. జేఏసీ పిలుపు మేరకు పట్టణ కేంద్రంలో స్వచ్ఛందంగా షాపులు బంజేసిన స్థానికులు. మార్వాడి వ్యాపారి హటావో తెలంగాణ వ్యాపారి బచావో అంటూ ఓయూ జెఏసి పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా (మార్వాడి గో బ్యాక్) నినాదం ఇవ్వడంతో శుక్రవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో వ్యాపారస్తులు స్వచ్ఛందంగా బంధు నిర్వహించి,నిరసన ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో వివిధ వ్యాపార సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ క్లాత్ అసోసియేషన్ అధ్యక్షులు కర్నాటి శ్యామ్,మాజీ అధ్యక్షులు తడక నరసింహ నేత మాట్లాడుతూ, గతంలో తెలంగాణను ఆంధ్ర పాలకులు దోచేస్తే,ఇప్పుడు గుజరాత్ రాజస్థానీ మార్వాడీలు దోచేస్తున్నారని అన్నారు.

ఇది తెలంగాణ వ్యాపారులను దెబ్బతీస్తూ,గ్రామీణ ప్రాంతాల వరకు విస్తరించిన మార్వాడీ లు అనేక వ్యాపారాలు చేస్తూ రాష్ట్రంలో స్థానిక వ్యాపారుల పొట్టగొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాళ్ల పెద్ద పెట్టుబడుల ధాటికి తట్టుకోలేక రాష్ట్రవ్యాప్తంగా చిరు వ్యాపారుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. తెలంగాణ పండగల స్ఫూర్తిని మార్వాడీలు దెబ్బతీస్తున్నారని, ఆహార ఉత్పత్తులు,సరుకుల కల్తీ దందాలో 97 శాతం మార్వాడీలే ఉన్నారని ఆరోపించారు.

ముఖ్యంగా హైదరాబాద్ కు కూత వేటులో చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో పూర్తిగా మార్వాడీలు అనేక వ్యాపారాలను విస్తరించుకోవడంతో,ఎన్నో సంవత్సరాలుగా వ్యాపారాలను నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్న స్థానికులమైన మేము మార్వాడీల వల్ల తమ జీవనం గడవలేకపోతుందని, మునుముందు తమ వ్యాపారాలు కొనసాగుతాయా లేవో నన్న నమ్మకం కూడా కలగడం లేదని తెలిపారు. ఈ నిరసన ర్యాలీలో క్లాత్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సుంకి గణేష్, గౌరవ అధ్యక్షులు జిల్లా చంద్రయ్య, ఉపాధ్యక్షులు పులిపాటి చిరంజీవి, సహాయ కార్యదర్శి పున్న రామకృష్ణ, కోశాధికారి మసనం యాదగిరి,కార్యవర్గ సభ్యులు బాష్పాల జగదీష్,గంజి రవి, రావుల ముత్యాలు, ఇమ్మడి కిషోర్, గోశిక స్వామి, పున్న సత్యనారాయణ, పిల్లలమర్రి అశోక్, జిల్లా బిక్షం, హరి శంకర్, పెద్దగోని రమేష్ వీరితోపాటు మిగతా వ్యాపారస్తులు కూడా నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గణేష్ మండప నిర్వాహకులతో పోలీస్ డిపార్ట్మెంట్ సమావేశం




**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:**
హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి గణేష్ నవరాత్రి ఉత్సవ మండప నిర్వాహకులకు పోలీస్ డిపార్ట్మెంట్ ఇతర డిపార్ట్మెంట్లకు సమన్వయ సమావేశం శుక్రవారం వి కన్వెన్షన్ హాల్ నందు హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, కార్యక్రమానికి ఎల్బీనగర్ డిసిపి ప్రవీణ్ కుమార్ ఐపీఎస్, వనస్థలిపురం ఏసిపి కాశిరెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొని గణేష్ నవరాత్రి ఉత్సవ లను నిర్వహిస్తున్న నిర్వాహకులు మండపాల వద్ద ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు చేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకొని నవరాత్రి ఉత్సవాలను నిర్వహించుకోవాలన్నారు, మండపాల వద్ద రాత్రి వేళలో చుట్టుపక్కల నివాసిత ప్రజలకు పెద్ద పెద్ద డీజే శబ్దాలు లేకుండా వారి నుండి అభ్యంత రాలు రాకుండా డీజే సౌండ్లను ఉపయోగించుకోవాలన్నారు, కార్య క్రమంలో హయత్ నగర్ ఇన్స్పెక్టర్ నాగరాజుగౌడ్, అడ్మిన్ ఎస్ఐ వెంకటరెడ్డి, లక్ష్మీనారాయణ హయత్ నగర్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# కీసర గుట్ట స్వామి వారికి అన్నాభిషేకము, తైలాభిషేకం



**కీసర, విశాలభారతి :**
శ్రావణ మాసం చివరి రోజు అమావాస్య కావడంతో శనివారం కీసర గుట్టకు పోటెత్తిన భక్తులు. ఈ నెల రోజులు శ్రావణ మాసంలో కీసర గుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామికి ప్రతి ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేయడం జరిగింది. శ్రావణ మాసం చివరి రోజు అమావాస్య కావడంతో స్వామి వారికి తైలాభిషేకము అలాగే అన్నాభిషేకము నిర్వహించారు. శ్రావణమాసం చివరి రోజు అమావాస్య కావడంతో క్షేత్రపాలకుడు ఆంజనేయం స్వామికి కూడా పంచామృతాభిషేకము నిర్వహించిన ఆలయ అధికారులు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ తటాకం నారాయణ శర్మ,ఆలయ ఈఓ కట్ట సుధాకర్ రెడ్డి,ఫౌండర్ ఫ్యామిలీ మెంబెర్స్,ట్రస్టు సభ్యులు కందాడి రాజి రెడ్డి,నల్ల మధు సుధాన్ రెడ్డి,దుర్గా ప్రసాద్ గౌడ్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# అతేపెద్ద నాచురల్ బాడీ బిల్డింగ్ పోటీలు

**రాజేంద్రనగర్, విశాలభారతి:**
అతిపెద్ద సహజ శరీర దృఢత్వ పోటీలు ఈనెల 23, 24వ తేదీలల రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో నిర్వహించనున్నట్లు ఐసీఎన్ ఇండియా, ఐసీఎన్ యూఏఈ అధ్యక్షుడు, డెక్కన్ అప్రైజింగ్ నిర్వాహకులు జే ఆచార్య తెలిపారు. శంషాబాద్ ఎస్ఎస్ కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ పోటీలలో నాలుగు వందల మందికి పైగా అథ్లెట్లు దేశ, విదేశాల నుంచి హాజరు కానున్నారని చెప్పారు. ఈ రెండు రోజుల యాక్షన్ ప్యాక్ ఈవెంట్‌కు వెల్‌వర్స్‌డ్ ప్రెజెంటింగ్ పార్ట్‌నర్‌గా వ్యవహరిస్తోందని తెలిపారు. ఈ ఈవెంట్‌కు ప్రత్యేక ఆకర్షణగా నేచరల్ ఫిట్‌నెస్‌కు మద్దతు ఇస్తూ టాలీవుడ్ హీరో అల్లు శిరీష్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారన్నారు. వివిధ వయసు విభాగాలు, కేటగిరీలలో బాడీబిల్డింగ్ ఫిట్‌ఫ్యాషన్, ఫిట్‌నెస్ మోడలింగ్, ట్రాన్స్‌ఫార్మేషన్ చాలెంజ్‌లలో




పోటీలు కలవన్నారు. భారతదేశాన్ని మక్కా ఆఫ్ నేచురల్ ఫిట్‌నెస్ గా నిలబెట్టడమే మా లక్ష్యమన్నారు. హైదరాబాద్‌కు ప్రపంచ ప్రమాణాలతో మాదకద్రవ్య రహిత ఫిట్‌నెస్ పోటీలను తీసుకు వస్తున్నామని చెప్పారు. అథ్లెట్లకు అంకితభావం, అభిరుచిని ప్రదర్శించడానికి అవకాశం కల్పిస్తూ కొత్త తరాన్ని ప్రేరేపించనున్నామని తెలిపారు. విభిన్న కేటగిరీ పోటీలలో మెన్ ఫిజిక్, క్లాసిక్ ఫిజిక్, బాడీబిల్డింగ్, మహిళల కోసం బికినీ, ఫిగర్, ఫిట్‌నెస్ మోడ%శ్రీ%8ల్, స్పోర్ట్స్ మోడల్ వంటి విభాగాలు ఉన్నాయన్నారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

ఆదివారం
24.08.2025
హైదరాబాద్

epaper:vishalabharati.com
www.vishalabharati.com





## యువకుడిని ఈడ్చుకెళ్లిన లారీ




**రాజేంద్రనగర్, విశాలభారతి:**
ఓ యువకుడు తన బైకుతో లారీని ఓవర్టేక్ చేస్తుండగా అది ప్రమాదవశాత్తు ఢీకొంది. ఈ సంఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం జరిగింది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. శంషాబాద్ నుంచి ఆరాంఘర్ వైపు వెళ్తున్న అర్బాజ్ (22) అనే యువకుడు లారీని ఓవర్టేక్ చేయడానికి ప్రయత్నించాడు. ఈ క్రమంలో రాజేంద్రనగర్ లోని అగ్రికల్చర్ యూనివర్సిటీ సమీపంలో బైక్ అదుపు తప్పి లారీ కిందపడటంతో కొంతదూరం ఈడ్చుకెళ్లింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మృతదేహన్ని పోస్ట్మార్టం కోసం ఉస్మానియా హాస్పిటల్ కి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**దేవరుప్పుల, విశాలభారతి:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న పనుల జాతర కార్యక్రమంలో భాగంగా పాలకుర్తి నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. అందులో భాగంగానే దేవరుప్పుల మండలంలోని కోలుకొండ, కడవెండి, దేవరుప్పుల, కామారెడ్డి గూడెం, ధర్మగడ్డ తండా, నీర్మాల గ్రామాలలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలకు,సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన పాలకుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిస్తేనే పేదల భద్రత, రైతులకు న్యాయం, యువతకు ఉపాధి కలుగుతుందని, అలాగే గ్రామీణ ప్రజల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని,ఈ ఆరోగ్య కేంద్రం ద్వారా గ్రామ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుతాయని తెలిపారు.ఈ కార్యక్రమాలలో ఎంపిడిఓ సురేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు నల్ల శ్రీరామ్, వైద్యాధికారి రవితేజ,విజయ డైరీ జిల్లా చైర్మెన్ కాసారపు ధర్మారెడ్డి,మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న, ఎన్ఎస్ యుఐ మండల అధ్యక్షుడు కొంగరి ఉమేష్,ఆయా గ్రామశాఖ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు,మహిళా నాయకురాళ్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇన్వెస్ట్మెంట్ పేరుతో ఘరానా మోసం




**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:**
పెట్టుబడుల పేరుతో మోసాలకు పాల్పడుతున్న ఇద్దరు ఘరానా మోసాలకు పాల్పడుతున్నటువంటి కేటుగాళ్లను అదుపులోకి తీసుకోవడం జరిగిందని

- పెట్టుబడుల పేరుతో ప్రజలను నమ్మబలికి డబ్బులు కాజేస్తున్న కేటుగాళ్ళ
- అదుపులోకి తీసుకున్న నాగోల్ పోలీసులు

నాగోల్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ మక్బుల్ జానీ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చిత్తూరు జిల్లా వేంకటగిరి కోటకు చెందిన ఖాన్ రియాజ్ (33), వృత్తిరీత్యా టీవీ టెక్నీషియన్ గా పని చేస్తూ మణికొండ రాజేంద్రనగర్ వద్ద నివసిస్తున్నట్లు తెలిపారు , అలాగే చిక్కడపల్లికి చెందిన సురేష్ (50) తో కలిసి 2024లో నాగోల్ చౌరస్తా వద్ద "మామ మెటల్స్" పేరుతో కంపెనీని స్థాపించారని దాని యందు పెట్టుబడుల పేరుతో ప్రజలను నమ్మబలికి లక్ష రూపాయలు పెట్టుబడి పెడితే రోజుకు 2000 లాభం ఇస్తామంటూ వంద రోజుల్లో పెట్టిన డబ్బుకు రెట్టింపు డబ్బులు వస్తాయని అమాయక ప్రజల వద్ద డబ్బులు కాజేస్తున్నారని అన్నారు. దానికి తోడు దుబాయ్ నుంచి బంగారం తెప్పించి తక్కువ ధరలో ఇస్తామంటూ ఆకర్షణీయమైన వాగ్దానాలతో అనేకమందిని నమ్మబలికి వారి వద్ద నుండి లక్షల్లో సొమ్మును కాజేస్తున్నారని అన్నారు, ఇటీవల కాలంలో నిందితులు కనిపించకపోవడంతో తాము మోసపోయాము అని తెలుసుకున్న వెంటనే బాధితులు నాగోల్ పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించారు, బాధితుల ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టిన పోలీస్ లు నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా ప్రజల వద్ద నుండి దాదాపు కోటి రూపాయలు వరకు పెట్టుబడిగా వసూలు చేసినట్లు దర్యాప్తులో బయటపడిందని ఇన్స్పెక్టర్ మహమ్మద్ మక్బూల్ జానీ తెలిపారు. అనంతరం నిందితులను అరెస్టు చేసి న్యాయస్థానం లో హాజరుపరచగా న్యాయమూర్తి వారిని రిమాండ్ కు తరలించారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:**
హయత్ నగర్ డివిజన్ లోని రంగనాయకులగుట్ట బస్తీలో నివసించే కందనమోని శివకుమార్ ఇంట్లో గురువారం రాత్రి గ్యాస్ సిలిండర్ పేలి అగ్నిప్రమాదం జరిగింది, అగ్ని ప్రమాదం జరిగిన విషయాన్నీ స్థానిక నాయకులు సమాచారం ఇవ్వడంతో శుక్రవారం ఉదయం సంఘటన స్థలాన్ని పరిశీలించి బాధితుల వివరాలను తెలుసుకోవడం జరిగిందని హయత్ నగర్ డివిజన్ బి.ఆర్.ఎస్. అధ్యక్షులు చెన్నగొని శ్రీధర్ గౌడ్ అన్నారు. అగ్ని ప్రమాద జరిగిన విషయాన్ని శ్రీధర్ గౌడ్ వెంటనే ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కి తెలియచేయడంతో తక్షణమే స్పందించి మానవతా దృక్పథంతో ఆర్థిక సహాయం 10,000 రూపాయల నగదు ను శ్రీధర్ గౌడ్ చేతుల మీదిగా శివకుమార్ దంపతులకు అందచేశారు, అగ్ని ప్రమాద విషయాన్నీ ఏం.ఎల్.ఏ. సుధీర్ రెడ్డి హయత్ నగర్ మండల రెవిన్యూ అధికారులతో మాట్లాడి బాధిత కుటుంబాన్ని అన్ని రకాల ఆదుకోవాలని కూడా కోరారని డివిజన్ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమం లో డివిజన్ యూత్ ప్రెసిడెంట్ డ్యాగల రాకేష్ కుమార్, బి.ఆర్.ఎస్.సీనియర్ నాయకులు పిట్టల లక్ష్మణ్ ముదిరాజ్, తొండ వెంకటేష్, రవి నాయక్, విష్ణువర్ధన్, మధు, మనోజ్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## పార్థివదేహానికి నివాళులర్పించిన క్యామ మల్లేష్

**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:**
రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్మెట్ మండలం ఇనంగూడ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బబ్బురి దేవేందర్ తల్లి బబ్బురి యశోదమ్మ మరణ వార్త స్థానికుల సమాచారం మేరకు తెలిసిన వెంటనే వెళ్లి వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగిందని భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ క్యామ మల్లేష్ తెలిపారు.



# ఫుట్‌బాల్ శిక్షణ తరగతులు ప్రారంభం

**కూకట్ పల్లి, విశాలభారతి:**
క్రీడలను కేవలం ఆటలుగానే కాకుండా ఒక మంచి కెరీర్‌గా కూడా ఎంచుకోవచ్చని అంతర్జాతీయ ఫుట్‌బాల్ దిగ్గజం టెర్రీ పీలాన్ అన్నారు. నగరంలోని సెయింట్ ఆండ్రూస్ హై స్కూల్‌లో సౌత్ యునైటెడ్ ఫుట్‌బాల్ క్లబ్ సంయుక్తంగా ప్రారంభించిన కొత్త ఫుట్‌బాల్ శిక్షణా కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఫోన్‌లు, టీవీలకు అతుక్కుపోకుండా క్రీడలపై దృష్టి పెట్టాలని సూచించారు. క్రీడలు క్రమశిక్షణతో పాటు భవిష్యత్తుకు మంచి అవకాశాలను అందిస్తాయని చెప్పారు. అలాగే, దేశవ్యాప్తంగా యువ ప్రతిభను ప్రోత్సహించడానికి సౌత్ యునైటెడ్ ఫుట్‌బాల్ క్లబ్ అనేక పాఠశాలలతో కలిసి పనిచేస్తోందని తెలిపారు. ఐర్లాండ్ దేశానికి చెందిన టెర్రీ పీలాన్ మాజీ లెఫ్ట్-బ్యాక్ ఆటగాడు. ఆయన మాంచెస్టర్ సిటీ, చెల్సియా, ఎవర్టన్ వంటి ప్రపంచ స్థాయి క్లబ్‌లకు ప్రాతినిధ్యం వహించారు. ఐర్లాండ్ తరపున 42 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడి, 1994లో ఫిఫా ప్రపంచ కప్‌లో కూడా ఆడారు. ప్రస్తుతం ఇండియాలోని సౌత్ యునైటెడ్ ఫుట్‌బాల్ క్లబ్‌కు టెక్నికల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. అంతకుముందు కేరళ బ్లాస్టర్స్‌కు కూడా కోచ్‌గా పనిచేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా సౌత్ యునైటెడ్ ఫుట్‌బాల్ క్లబ్ ప్రతినిధి స్టీవెన్, క్లబ్ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం టెర్రీ పీలాన్ బెలూన్‌లను గాలిలోకి వదలి శిక్షణా కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. చివరిగా, విద్యార్థులు పీలాన్‌తో కలిసి ప్రత్యేక శిక్షణా సెషన్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు హాజరై తమ పిల్లలకు ప్రోత్సాహం అందించారు.



## చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు ఇచ్చేవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు స్పష్టం చేశారు. శుక్రవారం నాగోల్ లోని డాంగే భవన్ లో బిసి ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతూ జనగణలలో కులగణన చేపట్టకుండా గత 11 సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా దేశవ్యాప్తంగా వెల్లువెత్తిన ఉద్యమాలకు వెరసి కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి కుల గణన చేపడతామని ప్రకటించి ఆర్డినెన్స్ జారీ చేయడమే బీసీల మొదటి విజయమని, అలాగే బీసీల కు రాజ్యాంగబద్ధమైన హక్కులు ఇతర డిమాండ్లు కూడా పరిష్కరించే వరకు బీసీలు ఉద్యమాలను కొనసాగిస్తూనే ఉండాలని, కులగణన లెక్కలు వచ్చిన తర్వాత విద్య ఉద్యోగ ఆర్థిక రాజకీయ రంగాలలో బీసీల వాటా లభిస్తుందని ఇట్టి విషయాన్ని వివిధ రంగాలలో పనిచేస్తున్న బీసీ నాయకత్వం క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలని సూచించారు. భారతదేశం.. ప్రపంచంలో అగ్ర దేశంగా అభివృద్ధి చెందుతుందని పాలకులు ప్రకటించుకుంటున్నారని దేశంలో 56శాతం బీసీలు వివక్షతకు గురవుతుంటే దేశం ఎలా అగ్రరాజ్యం అవుతుందని, నిజంగా కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే చట్టసభల్లో బీసీలకు 50% రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని కల్లబొల్లి మాటలు,ఓట్ల రాజకీయాలు చేయవద్దని తక్షణమే కేంద్ర%శీ%లో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని బీసీలకు విద్యా ఉద్యోగ రిజర్వేషన్లపై ఉన్న క్రిమిలేయర్ ఎత్తివేయాలని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బీసీలకు మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమం లో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి చింతకింది కుమారస్వామి,బిసి నాయకులు పిల్లుట్ల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ తిరుమలగిరి ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు

**తిరుమలగిరి, విశాలభారతి:**
లయన్స్ క్లబ్ తిరుమలగిరి ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగ తిరుమలగిరి ప్రభుత్వ కళాశాలలో సర్దార్ సర్వాయి పాపన్న గురించి హిస్టరికల్ మీద వ్యాసరచన పోటీలు నిర్వహించి, లయన్ జలగం రామచంద్రన్ గారి ఆర్థిక సహకారం తో కాలేజీ విద్యార్థులకు బహుమతులు మరియు నగదు పారితోషికము ప్రధానము చేసినారు అలాగే కాలేజీ ప్రిన్సిపాల్ గారికి సర్దార్ సర్వాయి పాపన్న ఫోటో ఫ్రేమ్ బహుకరించడం జరిగినది. ఈ కార్యక్రమం లో క్లబ్ అధ్యక్షులు లయన్ డా:మురళీధర్, క్లబ్ ప్రధానకార్యదర్శి లయన్ డా:డి. రమేష్ నాయక్, క్లబ్ ట్రెజరర్ లయన్ బి సుంధర్,లయన్ ఇమ్మడి వెంకటేశ్వర్లు, లయన్ ఐతే శ్రీనివాస్, లయన్ బుక్క శ్రీనివాస్, లయన్ నాగచారి, లయన్ సోమేష్, లయన్ గిరిగౌడ్, లయన్ గణేష్, కళాశాల ప్రిన్సిపాల్,కళాశాల లెక్చర్స్, గౌడ సంఘ అధ్యక్షులు గిలకత్తుల రాము గౌడ్,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈ సంవత్సరం వినాయక చవితి ఉత్సవాలు 9 రోజులే శుభప్రదం

**కీసర, విశాలభారతి:**
ఈ సంవత్సరం వినాయక చవితి భాద్రపద శుద్ధ చవితి బుధవారం 27 వ తేదీ ఉదయం 4:30 లకు వినాయకుని పూజ చేయుటకు శుభప్రదమని కీసర గ్రామ పురోహితులు వెంపటి సాయి కిరణ్ శర్మ శుక్రవారం హనుమాన్ దేవాలయంలో తెలిపారు.ఈ సంవత్సరం 7 వ తేదీ ఆదివారం రాత్రి 9:56 నిమిషాల నుండి చంద్రగ్రహణం ఉండడంతో 13 రోజులు, 21 రోజులు వినాయక ఉత్సవాలు సాధ్యం కాదు కాబట్టి,గణపతి నవరాత్రులు 9 రోజులు మాత్రమే చేసుకోవాలని కీసర గ్రామ పురోహితులు వెంపటి సాయి కిరణ్ శర్మ తెలిపారు.






## పీహెచ్‌డీ పట్టా అందుకున్న పోతిరెడ్డిపల్లి యువకుడు

**పోతిరెడ్డిపల్లి, విశాలభారతి:**
తెలంగాణ ఉద్యమంలో ఓయూ వేదికగా కీలక పాత్ర పోషించిన విద్యార్థి నాయకుడు బేగారి విష్ణు పీహెచ్‌డీ పట్టా అందుకున్నారు. సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బేగారి విష్ణు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ పూర్తి చేశారు. పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో ప్రొఫెసర్ అమరేందర్ రెడ్డి పర్యవేక్షణలో విష్ణు 'సర్వ శిక్ష అభియాన్: ఇంపాక్ట్ ఆన్ క్వాలిటీ ఎడ్యుకేషన్ ఇన్ గవర్నమెంట్ స్కూల్స్ ఆఫ్ సంగారెడ్డి డిస్ట్రిక్ట్, తెలంగాణ స్టేట్' అనే అంశంపై పరిశోధన చేసి పీహెచ్‌డీ పట్టా అందుకున్నారు. ఇటీవల జరిగిన ఓయూ స్నాతకోత్సవంలో విష్ణుకు గవర్నర్, వీసీ పట్టా అందించారు. తమ గ్రామానికి చెందిన యువకుడు పీహెచ్‌డీ పట్టా పొందడం పోతిరెడ్డిపల్లి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## మట్టి గణపతులను పూజిద్దాం

**కీసర, విశాలభారతి:**
కీసర ఆర్డీఓ వెంకట ఉపేందర్ రెడ్డి,కీసర సి ఐ లకు శుక్రవారం మట్టి గణపతి విగ్రహాలు అందజేసిన హరిత సేన రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నాయకపు మాధురి వెంకటేశ్.ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ వినాయక చవితి పండుగకు ప్రతి ఇంట్లో మట్టి వినాయకులను నేల కోల్పుకొని ప్రజలను కోరారు.మట్టి వినాయకులను నేల కోల్పడంతో కాలుష్యం కాకుండా పర్యావరణాన్ని కాపాడిన వారము అవుతాము అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఐ లు నాగరాజు,వెంకటేష్,హరి ప్రసాద్,కుమ్మరి అనజనేయులు,చినింగని బాల్ రాజు,మెట్టు సతీష్ యాదవ్,గోరేటి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

vishalabharathi Telugu Daily
విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం
24.08.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com




# సురవరం మరణంతీరని లోటు

**చౌటుప్పల్, విశాలభారతి:**
ప్రముఖ కమ్యూనిస్టు అగ్రనేత, సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి,నల్లగొండ మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి మరణం దేశ వామపక్ష, ప్రజాస్వామ్య, లౌకిక ఉద్యమాలకు తీరని లోటని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో, బస్టాండ్ ఎదురుగా కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు, ఈ సందర్బంగా శేఖర్ రెడ్డి మాట్లాడుతు ఏఐయస్ఫ్ విద్యార్థి ఉద్యమాలతో మొదలైన ఆయన రాజకీయ ప్రయాణం సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి వరకు ఎక్కడ రాజీ పడకుండా మిలిటెంట్ ఉద్యమాలను రూపొందించడంతో పాటు భారత దేశ వ్యాపితంగా సిపిఐ పార్టీ ప్రజాపోరాటాలను విస్తృతం చేసారని,2012 నుండి 2019 వరకు జాతీయ కార్యదర్శిగా దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారని. నల్లగొండ పార్లమెంట్ సభ్యునిగా1998,2004 సంవత్సరాలలో 2 పర్యాయలు ఈ ప్రాంత ప్రజల సమస్యలతో పాటు, దేశంలో ముఖ్యమైన చట్టాలను రూపొందించడంలో సురవరం క్రియాశీలక పాత్ర పోషించారని, ముఖ్యంగా ఉపాధి హామీ చట్టం, సమాచార హక్కు చట్టం కోసం పార్లమెంట్ లో కొట్లాడి సాధించిన గొప్ప వ్యక్తి అన్నారు. కార్యక్రమంలో సిపిఐ మున్సిపాలిటీ కార్యదర్శి పగిల్ల మోహన్ రెడ్డి,ఏఐయస్ఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరి వెంకటేష్,టంగుటూరు రాములు,రొండి నర్సింహా,బద్దుల సుధాకర్,దాసరి అంజయ్య, బోయ మంకులు,నీళ్ల బిక్షపతి,రహమాన్,బేధారకోట యాదయ్య,గంగన బోయిన నర్సింహా, ఉబ్బు దర్శన్,మేడి మహేష్,కే ఈశ్వర్,స్వామి, ఆరుట్ల బాబు,బి యాదయ్య,తిరిగి సంజీవ,తదితరులు పాల్గొన్నారు.



# సురవరం మనమధ్య లేకపోవడం బాధాకరం

**తిరుమలగిరి, విశాలభారతి:**
ప్రముఖ కమ్యూనిస్టు అగ్రనేత,సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి,నల్లగొండ మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి మరణం దేశ వామపక్ష, ప్రజాస్వామ్య,లౌకిక ఉద్యమాలకు తీరని లోటని మండల కార్యదర్శి ఎస్డి ఫయాజ్ మియా అన్నారు. తిరుమలగిరి మండల కేంద్రం తొండ గ్రామంలో సిపిఐ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ఆయన ఉపన్యాసాలు శత్రువును సైతం మెప్పించేలా ఉండేవని అలాంటి నాయకుడు నేడు మనమధ్య లేకపోడం సిపిఐ పార్టీకి, కమ్యూనిస్ట్ ఉద్యమానికి లోటని వారి స్ఫూర్తిని భావితరాలకు అందేలా అందరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా వ్యవసాయ వర్కింగ్ కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఇక్బాల్, ఎల్లంల కొమురెల్లి, కుదురుపాక ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.



# సిసి రోడ్ల నిర్మాణ పనులను పరిశీలించి కార్పొరేటర్ కళ్లెం

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
హయత్ నగర్ డివిజన్లోని రామకృష్ణ నగర్ జరుగుతున్న నూతన సిసి రోడ్ల నిర్మాణ పనులను స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి కాలనీ వాసులు, అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రాబోవు కాలంలో కాలనీ వాసులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లెవెల్స్ సరి చూసుకుంటూ సిసి రోడ్ల నిర్మాణం పనులు చేపట్టాలని సంబంధిత అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఇ హేము నాయక్, వర్కి ఇన్స్పెక్టర్ సురేష్,కాలనీ వాసులు బొంగు రఘు, సద్గుణ రావు, రామ్ రెడ్డి, చంద్రయ్య, పూర్ణ, శ్రీను, అశోక్, ధర్మేందర్ తోపాటు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# కల్వర్టు పనులు త్వరగా ప్రారంభించండి

**బోడుప్పల్: విశాలభారతి:**
బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కీ కేటాయించిన 3.45 కోట్ల నిధులతో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అసంతృప్తిగా ఉన్న ఇంకా పనులు జరగాల్సిన సాయిరాం కల్వర్ట్ నుండి సుద్దకుంట నాలా డ్రైన్ బాక్స్ పనులను త్వరగా ప్రారంభించాలని బోడుప్పల్ కమీషనర్ శైలజా తో కలిసి పరిశీలించిన బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ . వారితో పాటు బి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు సుమన్ నాయక్ సీసా వెంకటేష్ మరియు కాంగ్రెస్ నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# మట్టి గణపతి నీ పూజించండి

**ఎల్బీనగర్, విశాలభారతి:**
మట్టి గణపతి నీ పూజించండి పర్యావరణాన్ని కాపాడండి అని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. తిరంగ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాగోల్ చౌరస్తా వద్ద 63 ఫీట్ల శ్రీ విష్వసేన మహా గణపతిని ఆయన సందర్శించి విరాళం అందించారు.



# మన్సూరాబాద్ కార్పొరేటర్ పై చర్యలు తీసుకోవాలి




- ఆధారాలు లేని ఆరోపణలు చేసిన కొప్పుల నర్సింహా రెడ్డి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి
- ఎల్.బి.నగర్ బి ఆర్ ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు డిమాండ్
- కొప్పుల నర్సింహా రెడ్డి పై ఎల్ బి నగర్ ఏసీపి, సీఐ లకు కంప్లైంట్ లెటర్ చేసిన అందించిన నాయకులు

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
ఎల్బీనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి పై మనసురాబాద్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి ఒక ప్రైవేట్ సివిల్ కాంట్రాక్టర్ కి మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డికి మధ్య జరుగుతున్న వివాదంలో కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి,ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పై బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులపై గంజాయి బ్యాచ్ అని నింద వెయ్యడం జరిగింది. అబద్ధపు నిందలు, అనుచిత వ్యాఖ్యలు చేసిన కొప్పుల నర్సింహా రెడ్డి మీద చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఎల్.బి.నగర్ బి ఆర్ ఎస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో ఎల్ బి నగర్ ఏసీపీ, సి ఐని కలిసి కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్బంగా రవి ముదిరాజ్,జక్కిడి రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ.. ఆధారాలు లేని ఆరోపణలు చేసిన కొప్పుల నర్సింహా రెడ్డి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేని పక్షంలో జరిగే పరిణామాలను ఎదుర్కోడానికి సిద్ధంగా ఉండాలని హెచ్చరిచారు,ఈ నింద వేయడానికి కొప్పుల నర్సింహా రెడ్డి దెగ్గర ఉన్న ఆధారాలను బయట పెట్టాలని, లేకపోతే ముక్కు నేలకి రాసి ఎమ్మెల్యే కి బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు,
కొప్పుల నర్సింహా రెడ్డి తోని ఉండేది గంజాయి బ్యాచ్, ఆయన చేసేది గంజాయి వ్యాపారం. అది కప్పిపుచ్చుకోడానికి పక్కనోళ్ళ మీద దుష్ప్రచారం చేస్తుండు అని,స్వయానా ఆయన బామ్మర్ది, ఆయన అనుచరుడు గంజాయి తీసుకునే ఆధారాలను పోలీస్ డిపార్ట్మెంట్ వారికీ అందజేసి వారి మీద తగు చర్యలు తీసుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఎల్.బి.నగర్ యూత్ విభాగం అధ్యక్షులు రవి ముదిరాజ్, సీనియర్ నాయకులు నర్సింగ్ రావ్, తిలక్ రావ్, జక్కిడి రఘువీర్ రెడ్డి, శ్రీనాథ్, రవి, అఖిల్, సాయి, శివ, త్రిలోక్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవండి




- సీఐ మన్మధ కుమార్
- ప్రతిభ ఒకేషనల్ కళాశాలలో రక్తదాన శిబిరం

**చౌటుప్పల్, విశాలభారతి:**
రోడ్డు ప్రమాదాలు,అత్యవసర సమయాల్లో క్షతగాత్రులకు రక్తం అవసరం అవుతున్న నేపథ్యంలో అటువంటి వారికి ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణాలను కాపాడాలని చౌటుప్పల్ సిఐ మన్మధ కుమార్ తెలిపారు. శనివారం పురపాలక కేంద్రం గాంధీ పార్క్ వద్ద ఉన్న ప్రతిభ ఒకేషనల్ కళాశాలలో బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం యొక్క పూర్వపు చీఫ్ ప్రకాష్ మణి దాదీ 18వ పుణ్య తిథి సందర్భంగా ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరం కార్యక్రమంలో చౌటుప్పల్ సిఐ మన్మధ కుమార్ పాల్గొని వారి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ... రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న ఎంతో మందికి ప్రాణదాతలు చేసిన వారు అవుతారని అన్నారు. రక్తదానం చేసిన వారికి ప్రశంసా పత్రాలు అందజేసి వారిని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ భార్గవ్, బ్రహ్మ కుమారిస్ సెంటర్ ఇన్చార్జ్ స్వర్ణలత, కళాశాల కరస్పాండెంట్ సిలివేరు ధనలక్ష్మి,ప్రిన్సిపాల్ సిలివేరు శ్రీనివాస్,అధ్యాపక బృందం, వాలంటరీస్ ముత్యాలు, లక్ష్మి,మురళి, సుధాకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా రైతుపై మాజీ సర్పంచ్ దౌర్జన్యం

- కురవి మండల తట్టితండలో మాజీ సర్పంచ్ దౌర్జన్యం
- మహిళా రైతుపై దాడి యత్నం
- వారసత్వ భూముల వివాదంలో కుటుంబ ఐక్యత చెడగొట్టే ప్రయత్నం
- భూక్యా రమేష్ పాత్రపై గ్రామస్తుల ఆగ్రహం
- 2021లో జరిగిన దాడి ఘటనలోనూ నిందితులు రాజకీయ అండదండలతో తప్పించుకున్నారని ఆరోపణ

**కురవి, విశాలభారతి:**
పదిమందికి న్యాయం చెప్పాల్సిన ప్రజాప్రతినిదే ఓ మహిళాపై అరాచకం చేస్తున్న వైనం. అది ఎవరో కాదు మహబూబాబాద్ జిల్లా కురవి మండలం తట్యి తండ కు చెందిన మాజీ సర్పంచ్ భూక్యా రమేష్. ఓ మహిళ రైతుపై కర్రలతో తండ పెద్దల సమక్షంలో దాడి చేయడానికి ప్రయత్నిస్తూ అరాచకం సృష్టించాడు. బాధితురాలి కథనం ప్రకారం మహబూబాబాద్ జిల్లా కురవి మండలం లోని తట్యి తండ కు చెందిన బోడ మంగ్యా నాయక్ ఆ రైతుకు ఇద్దరు భార్యలు. మొదటి భార్య సోనియా కి ఇద్దరు సంతానం ఒక కుమారుడు బోడ హచ్య, ఒక కూతురు, రెండో భార్య కోమిటికి నలుగురు సంతానం. కోబల్, సంత్య, తారాచంద్, రామ్ చంద్, అయితే వారసత్వంగా ఉన్నటువంటి భూమిని తమ వారసులకు సుమారు 3 ఎకరాల చొప్పున పంచి ఇవ్వడం జరిగింది. ఉమ్మడిగా ఐదుగురు కుమారులు వారసత్వంగా వచ్చిన భూమిని పంచుకోవడం జరిగింది. తదుపరి వారి వారసులు బోడ హచ్య నాయక్ కుమారుడు దేవేందర్, రెండవ భార్య నలుగురు కుమారుల్లో బోడ విజయ్, బోడ కోటేష్, బోడ రమేష్, బోడ రాజేష్ లు వారికి సుమారు వారసత్వంగా మూడు ఎకరాల భూమిని పంచడం జరిగింది. సాఫీగా ఉమ్మడిగా సాగుతున్న ఈ కుటుంబంలో ఒక ప్రజా ప్రతినిధి మాజీ సర్పంచ్ భూక్య రమేష్ కుటుంబంలో స్విచ్ పెట్టి, రెండవ భార్య వారసుల మనవాళ్లను ఎగేస్తూ, మొదటి భార్య మనవడు దేవేందర్ పై దాడికి ప్రయత్నం చేస్తున్నారు. 2021 ఏప్రిల్ 14న బోడ కుమారి పై, బోడ దేవేందర్ పై భూమి గట్టు విషయంలో దాడికి పాల్పడ్డారు. దీనితో మనస్థాపనకు గురైన బోడ దేవేందర్ కురవి పోలీస్ స్టేషన్లో 2021 ఏప్రిల్ 14న ఫిర్యాదు చేసి వారి కొట్టిన దెబ్బలకు భరించలేక గడ్డి మందు తాగాడు. ఈ విషయంలో అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేసి నిందితులపై కేసు నమోదు చేశారు. బాధితుడు 9 మందిపై ఫిర్యాదు చెయ్యగా అందులో బోడ కోటేష్, బోడ రాజేష్, బోడ కోటేష్, బోడ రాజేష్, బోడ బుజ్జి, భూక్యా రమేష్ రాజకీయ అండదండలతో అధికారులు వీరిని తప్పిస్తూ మిగతా వారిపై కేసు నమోదు చేశారు. వారసత్వంగా ఐదుగురు కుమారులలో బోడ తారాచంద్ 14 గుంటల భూమిని అమ్మడానికి పెద్దల సమక్షంలో విషయం తెలిపారు.
అందు లో భూమి పక్కనే ఉన్న బోడ దేవేందర్ బాయాన గా 10,000 రూపాయలుగా పెద్దలకు సమర్పిం చారు. రాజకీయ పలుకుబడిలతో భూక్యా రమేష్ కావాలని ఉమ్మడిగా ఉన్న కుటుంబంలో స్విచ్ పెడుతూ బోడ కోటేష్ తో 30 వేల రూపాయలు ఆయన పెట్టించాడు. ఆ క్రమంలో ఉమ్మడి కు టుంబంలో స్విచ్ పెట్టి గొడవలు సృష్టించి దేవేం దర్ని మానసికంగా దెబ్బతీయడానికి ప్రయత్నిం చాడు. తదుపరి గ్రామ పెద్దలు ఉమ్మడి కుటుంబా న్ని ఐక్యత కోసం 2025 జూన్ 9న, పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తున్న సందర్భంలో పెద్దమను షులు వారసత్వంగా సంక్రమించిన గ్రామ రెవె న్యూ భూమి తమ దారి కోసం బోడ విజయ్, భూ క్యా వేంకన్న, బోడ అరుణ్ బోడ గోదావరి , బోడ రాజేష్, బోడ బుజ్జి, బోడ పార్వతి లు, మాజీ సర్పంచ్ భూక్యా రమేష్ మాటలతో ఏకభవిస్తూ బోడ దేవేందర్ పై దాడికి దిగారు.
దీంతో 2025 జూన్ 29న, కురవి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశానన్నారు. దీంతో గ్రామ పెద్దలు కలగజేసుకొ ని కుటుంబ ఐక్యత కోసం ఓ నిర్ణయానికి వచ్చి గట్టు దారి కోసం ఒక నిర్ణయానికి వచ్చారు. గట్టులో ఇరువురు రైతులు రెండు రెండు ఫీట్లు నాలుగు ఫీట్ల దారి కల్పించే విధంగా వారి వాంగ్మూలంతో పెద్దమనుషులు అగ్రిమెంట్ చేశారు. కానీ ఈ కుటుంబాన్ని విచ్చిన్నం చేయడం కోసం ప్రయత్నిస్తున్న మాజీ సర్పంచ్ భూక్యా రమేష్, కలగజేసుకొని బోడ దేవేందర్ తన భూమి చుట్టూ రెండు ఫీట్లను వదిలేసి పంట రక్షణ కోసం కనీలతో ఫెన్సింగ్ తిప్పుకున్నారు. కాగా 2025 జూన్ 29న, పెద్దల సమక్షంలో రాయించుకున్న అగ్రిమెంట్ ప్రకారంగా అగ్రిమెంటును ధిక్కరించిన వారికి 50,000 జరిమానా విధించడం జరిగింది. అందుకు ఇరుగురు అంగీకరించారు.



దాన్ని ధిక్కరిస్తూ బోడ దేవేందర్ కేటాయించిన రెండు పీట్ల దారిలో నడుస్తున్నారు. కానీ పెద్దల అగ్రిమెంట్ను ధిక్కరిస్తూ రెండు ఫీట్ల దారిను ఇవ్వకపోగా పంట రక్షణ కోసం బోడ దేవేందర్ ఏర్పాటు చేసుకున్న ఫెన్సింగ్ కనీలను శనివారం మాజీ సర్పంచ్ భూక్యా రమేష్ అండదండలతో ధ్వంసం చేశారు. ఈ విషయంపై పెద్దల సమక్షంలో మాట్లాడడానికి పోతే మాజీ సర్పంచ్ భూక్యా రమేష్ కలగజేసుకొని నీ అంతు చూస్తారా. అని అంటూనే నీ భార్య కుమారిని హత్యాచారం చేపిస్తానంటూ కర్రతో పెద్దల సమక్షంలో దాడికి ప్రయత్నించారు. వారిపై పోలీస్ అధికారు విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. దాంతోపాటు ఎప్పుడు ఏ సమయంలో పాగ ఏసి హత్య చేయడానికి పాల్పడే అవకాశం ఉన్న విన్నది కనుక మాకు రక్షణ కల్పించాలని గిరిజన మహిళ రైతు బోడ కుమారి కోరారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం
24.08.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## నార్సింగిలో అక్రమ నిర్మాణాలు కూల్చివేత



**రాజేంద్రనగర్, విశాలభారతి:**
గండిపేట మండలం నార్సింగి మున్సిపల్ పరిధిలో అక్రమ నిర్మాణాలను టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేశారు. కొందరు సర్వీస్ రోడ్డును ఆక్రమించి కమర్షియల్ షెడ్లను ఏర్పాటుచేశారు. ఈ విషయంలో నార్సింగి మున్సిపల్ అధికారులకు స్థానికులు పిర్యాదు చేశారు. దీనితో శుక్రవారం కమిషనర్ కృష్ణ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ అధికారి మణిహారిక ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు మధ్య జేసీబీ లతో కూల్చివేతలు చెపట్టారు. ఈ క్రమంలో అక్రమాదారులకు, అధికారులకు మధ్య గొడవ జరిగింది.

## ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై
# కఠిన చర్యలు తీసుకోవాలి



- సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేత
- సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి యాదయ్య,జిల్లా కార్యవర్గ సభ్యులు ఏర్పుల నరసింహ

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
అబ్దుల్లా పూర్ మెట్ మండలం రామోజీ ఫిలిం సిటీ పరిధిలో ఉన్నటువంటి ప్రభుత్వ భూములు వేముల కత్వా , ఇందిరా సాగర్ , పటేల్ కుంట ఎఫ్ టి ఎల్ భూములను ఆక్రమించి భారీ ఎత్తున గోడ నిర్మించిన వారిపై కఠిన చేర్యలు తీసుకోవాలని ఎఫ్ టి ఎల్ భూములను అక్రమదారుల నుండి వాటిని రక్షించాలని శుక్రవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రంగా రెడ్డి జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం జరిగింది, ఈ సందర్భంగా రంగా రెడ్డి జిల్లా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి, యాదయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏర్పుల నరసింహ, మాట్లాడుతూ, రామోజీ ఫిలిం సిటీ యాజమాన్యం, వేముల కత్వ ఎఫ్ టి ఎల్ భూముల నందు భారీ ఎత్తున నిర్మిస్తున్నటువంటి గోడను నిర్మించి కత్వను ఆక్రమించారు, పటేల్ కుంటను, ఎఫ్ టి ఎల్ బప్పర్ జోన్నులో రామోజీ ఫిలిం సిటీ మెన్ గేట్ వద్ద భారీగా రోడ్డు వేసి ఆక్రమించారని, ఫిలిం సిటీ మెయిన్ గేట్ అందులో వస్తుంది, అదేవిధంగా ఇందిరా సాగర్ చెరువును కూడా, ఆక్రమించడం జరిగింది అని అన్నారు,రామోజీ ఫిలిం సిటీ యాజమాన్యం, అక్రమగా యదేచ్చగా అక్రమ కట్టడాలను నిర్మిస్తు వారి ఆగడాలను అడ్డుకునే వారు లేకుండా పోయారు అని అన్నారు, ప్రభుత్వ భూములు సర్వేనెంబర్, 307లో 60 ఎకరాలకు పై చిలుకు భూమిని అందులో 20 ఎకరాలు, ఉషోదయ ఎంటర్ప్రైజెస్ పేరున ఉన్నట్టు, రామోజీ ఫిలిం సిటీ మెయిన్ గేట్ నుండి లోపల వరకు ఇంకా చాలా ప్రభుత్వ భూములు వారి కబ్జాలో ఉన్నట్టు , 301 సర్వే నెంబర్లలో 6 ఎకరాలు ప్రభుత్వ భూమిని అనాజ్ పూర్ ఎస్సీ రైతులకు పట్టాలి ఇవ్వడం జరిగింది, ఆ భూమి ఫిలిం సిటీ గేటు లోపల ఉండటం వల్ల, రైతులను రాకుండా అడ్డుకొని, కోర్టు ఆర్డర్ అడ్డు పెట్టుకొని, ఫిలిం సిటీ ఆధీనంలో ఉంచుకుంటున్నారు అని అన్నారు, సర్వేనెంబర్ 251 లో ఉన్నటువంటి పది ఎకరాలు భూమిని కూడ ఆక్రమించి ఉన్నారు. ఫిలిం సిటీ యాజమాన్యం అంటే చుట్టుపక్కల గ్రామాల వారికి అందరికీ ఒక గౌరవం ఉండే, అలాంటివారు, ప్రభుత్వ భూమిని ఆక్రమించుకోకుండా వారి దగ్గర ఉన్న భూములను, సర్వే చేయించి స్వచ్ఛందంగా అర్హులైన పేదలకు ఇచ్చి, వారి గౌరవం నిలబెట్టుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు వరకాల ముత్యాలు, అనాజ్ పూర్ గ్రామ నాయకులు ఎలుక పెల్లి మహేష్, బాలరాజ్, కావాలి రాములు, మల్లయ్య, ఇంజమూర్ రవి, వెంకటేష్తో పాటు వివిధ గ్రామాల ప్రజలు రైతులు పాల్గొన్నారు.

## శిథిలావస్థలో జోర్పూర్ ప్రాథమిక పాఠశాల



**ఆర్మూర్, విశాలభారతి:**
నందిపేట్ మండల కేంద్రానికి అనుకొని ఉన్న జోరుపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరింది.ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు ఉంది. ఇందులో సుమారు 25 మంది విద్యార్థులు చదువుతున్నారు.కేవలం ఒకే గది ఉండడంతో విద్యార్థులకు ఇబ్బంది పడుతున్నారు.. గదిలో పై పెచ్చు ఉడిపడడంతో విద్యార్థులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. గోడలు కూడా పగలు వచ్చాయి. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు విద్యార్థులు వేడుకుంటున్నారు.

# సౌమ్య విద్యామందిర్‌లో బోనాల సందడి



**చిట్యాల, విశాలభారతి:**
బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక అని ఎస్ వీఎం పాఠశాల డైరెక్టర్ బొడిగె రవీందర్ అన్నారు. చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యామందిర్ ( ఎస్ వీఎం) పాఠశాలలో శ్రావణమాసం ముగింపు సందర్భంగా శుక్రవారం విద్యార్థులు, ఉపాధ్యాయులు బోనాల పండుగను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. వేడుకల్లో భాగంగా విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి, తమ ఇళ్ల నుంచి ప్రత్యేకంగా అలంకరించిన బోనం కుండలను తలపై ఎత్తుకుని పాఠశాలకు చేరుకున్నారు. అనంతరం విద్యార్థులు శివసత్తుల పూనకాలు.. పోతరాజు విన్యాసాల ప్రదర్శనలు, డప్పు చప్పుళ్ల మధ్య బోనాలతో ముత్యాలమ్మ ఆలయం వరకు ఊరేగింపుగా వెళ్లారు. ఆలయంలో ప్రదక్షిణలు చేసి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొబ్బరికాయలు కొట్టి బోనం, నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. విద్యార్థుల వేషధారణలు, పోతారాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు గ్రామస్తులను ఆకట్టుకున్నాయి. అంతకుముందు పాఠశాల ఆవరణలో విద్యార్థులు డీజే పాటలతో నృత్యాలు చేస్తూ సందడి చేశారు. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి డైరెక్టర్ రవీందర్ మాట్లాడుతూ పాఠశాలలో బోనాల పండగను నిర్వహించడం ద్వారా విద్యార్థులకు మన పండగలు, సంప్రదాయం గురించి తెలుసుకోవడంతో పాటు మానసికోల్లాసం పెరుగుతుందని తెలిపారు. బోనాల పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు.
ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బొడిగె విజయ్ కుమార్, ఉపాధ్యాయులు బొడిగె రాణి, రుద్రారపు లావణ్య, ఈరమల్ల లూసిక, మునుకుంట్ల వేణు, మునుకుంట్ల స్వాతి, బెల్లంకొండ రాజేశ్వరి, కోనేటి యాదగిరి, సూరోజు హర్షిణి, విద్యార్థులు ఆనంది, వర్షిత, జ్యోతి, దివ్య, ఇందు, సుప్రీత్, శివతేజ, ప్రణీత్, కార్తీక్, మోక్షజ్ఞ, కావ్య, శృతి, హన్సిక, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మానాన్న అనాధాశ్రమంలో అన్నదానం



**చౌటుప్పల్, విశాలభారతి:**
రంగారెడ్డి జిల్లా అంబర్ పెట్ మున్సిపాలిటీ కుంట్లూరు గ్రామానికి చెందిన కీర్తిశేషులు సుంచు త్రినాథ్ రెడ్డి 21వ జయంతి సందర్భంగా శుక్రవారం చౌటుప్పల పట్టణ కేంద్రంలోని అమ్మానాన్న అనాధాశ్రమంలోని అనాధలకు ఆయన తల్లిదండ్రులు సుంచు జంగారెడ్డి లావణ్య దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు త్రినాథ్ రెడ్డి చిత్రపటానికి కుటుంబ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తాత బాల్ రెడ్డి, నాయనమ్మ అండాలు, చెల్లెల్లు హిందూ, చాతుర్య, ఎల్లగిరి గ్రామ మాజీ సర్పంచ్ రిక్కల ఇందిరా సత్తిరెడ్డి సుంచు శ్రీను రెడ్డి, పిన్ని సబితా, పిసాటి అంజిరెడ్డి, కలమ్మ, కోమటిరెడ్డి సుజీవారెడ్డి, పల్లవి, చప్పిడి ప్రదీప్ రెడ్డి, అనూష, రాజేశ్వరి, రిక్కల నిఖితా రెడ్డి, పవ న్యా, అమ్మానాన్న అనాధాశ్ర మం వ్యవస్థాపకులు,శ్రీ శంకర గురూజీ పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తున్న ఎన్డీఏ ప్రభుత్వం



**వాజేడు, విశాలభారతి:**
భారతదేశంలో ప్రతిపక్షాలను నిర్వీర్యం చేసే చట్టాలను ఎన్డీఏ ప్రభుత్వం పార్లమెంట్లో బిల్లు ప్రవేశ పెట్టింది. బిల్లును ఎన్డీఏ లో ఉన్న పార్టీలు కూడా వ్యతిరేకిస్తున్నాయి దీని ద్వారా ప్రజాస్వామ్యం మనుగడ దెబ్బ తింటుంది రాజ్యాంగానికి పూర్తి విరుద్ధంగా ఇలాంటి కఠినమైన చట్టాలను మోడీ ప్రభుత్వం తీసుకురావడం బాధాకరం దీనికి భారతదేశంలో ఉన్న పార్టీలన్నీ వ్యతిరేకిస్తున్నాయి. ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ తీవ్రంగా వ్యతిరేకిస్తూ పూర్తిగా రాజ్యాంగాన్ని అమలు చేయకుండా రాజ్యాంగాన్ని రూపుమాపాలని ఎన్డీఏ ప్రభుత్వం ప్రయత్నాలు కొనసాగిస్తున్నాయి ఓటు చోరీ జరిగిందని భారత దేశ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఒకవైపు పోరాటం చేస్తుంటే మరోవైపు రాజ్యాంగాన్ని ఖూనీ చేసే ప్రయత్నంలో ఎన్డీఏ ప్రభుత్వం ఉందని ఆయన ఎద్దేవా చేశారు. ఎన్డీఏ ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల వలన నిరుపేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఉన్నత వర్గాలకే ఎన్ డి ఏ ప్రభుత్వం పట్టం కడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చింత కార్తీక్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డిఎంజేయు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా వెంకటేశ్వర్లు



**తిరుమలగిరి, విశాలభారతి:**
డిజిటల్ మీడియా జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సీనియర్ జర్నలిస్ట్ ప్రజా వాయిస్ ఎడిటర్ బి వెంకటేశ్వర్లు, సూర్యాపేట జిల్లా కన్వీనర్ గా టీజీ వాయిస్ ఎడిటర్ షేక్ చాంద్ పాషాను నియమిస్తూ ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో డిజిటల్ మీడియా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని వారు అన్నారు. డిజిటల్ మీడియాకు రాష్ట్ర ప్రభుత్వం చట్టబద్ధత కల్పించి అందరు జర్నలిస్ట్ లమాదిరిగానే అక్రిడేషన్లు ఇవ్వాలని ప్రభుత్వ పథకాలలో వాటా కల్పించాలని వారు కోరారు. అలాగే ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ తో పాటు ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు తదితర పథకాలలో అవకాశం కల్పించాలని వారు కోరారు. తనపై నమ్మకంతో నియమించిన రాష్ట్ర అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ కు వారు కృతజ్ఞతలు తెలిపారు.



## కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే

**ఉప్పల్, విశాలభారతి:**
అంబేద్కర్ సచివాలయంలో రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని కలిసి ఉప్పల్ లో వరంగల్ జాతీయ రహదారిపై సాగుతున్న పనులు గురించి చర్చించడం జరిగింది.ఏకకాలంలో ఎలివేటెడ్ కారిడార్, రహదారి పనులు ప్రారంభమయ్యాయి. కారిడార్, రహదారి విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు సానుకూలంగా స్పందించడంతో పాటు వెంటనే కారిడార్, రహదారి పనులను చేపట్టాలని మొదట పనులు మొదలు పెట్టాలని జీహెచ్ఎంసీ చేయగా తాజాగా జిహెచ్ఎంసి కాకుండా ఆర్ అండ్ బీ శాఖల అధికారులకు ఆదేశించడంతో పనులు జరుగుతున్నాయి అని ఆయన అన్నారు.ఉప్పల్ నారపల్లి వరకు ఎలివేటెడ్ కారిడార్ పనులను చేపట్టి ఏడేళ్లు దాటింది. సగం కూడా పనులు కాలేదు. మరోవైపు కింద రహదారి ఇటీవల కురుస్తున్న వర్షాలతో గుంతలు పడి అధ్వానంగా మారింది అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ రెండు రకాల పనులను సమన్వయంతో సకాలంలో పూర్తి అయ్యేలా చూడాలని ఆర్ అండ్ బీ ఆదేశించడంతో పనులు చకచక సాగుతున్నాయి అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నాట్య మయూరాలు

### అలరించిన హర్షిత రెడ్డి, రుచితా రెడ్డిల భరతనాట్య ఆరంగేట్ర ప్రదర్శన

**శేరిలింగంపల్లి, విశాలభారతి:**
అక్కాచెల్లెళ్ల భరతనాట్య అరంగేట్ర ప్రదర్శన ఆధ్యాంతం ఆకట్టుకుంది. మాదాపూర్లోని శిల్పకళా వేధికలో శుక్రవారం నిర్వహించిన ఆరంగేట్ర ప్రదర్శనలో కొత్తకాపు హర్షిత రెడ్డి, కొత్తకాపు రుచితారెడ్డిలో భరతనాట్య గురువు సంతోష్ కుమార్ తమంగ్ పర్యవేక్షణలో నాట్య మయూరాలుగా మైమరచి నర్తించారు. షణ్ముఖ కౌత్వం, అలరిపు, జతిస్వరం, శబ్దం, పదవర్ణం, నటనం, ఆడినార్, రామచంద్ర భజన, తిల్లాన అంశాలను భరతనాట్య నృత్యరూపకంలో నర్తించిన తీరు చూపరులను కట్టిపడేసింది. నాట్యం పట్ల ఇష్టం, గౌరవం, సాధన పట్ల ఏకాగ్రతలను వారి నృత్యం ద్వారా చూపించారంటూ కర్ణాటిక్ సంగీత గురువు డాక్టర్ మీనాక్షి పద్మనాభం అన్నారు. ఈ కార్యక్రమంలో హర్షిత, రుచితల తల్లిదండ్రులు గాయత్రి, జగన్మోహన్రెడ్డి, భరతనాట్య గురువు డాక్టర్ పీ ఇందిరా హేమ, కూచిపూడి గురువు డాక్టర్ విజయపాల్ పతోత్, వోకల్స్ జయకుమార్ భరద్వాజ, గౌతమ్, గోపాలకృష్ణ, రాయప్రోలు సుధాకర్, వెంకటేశం, రవికుమార్లు అందించారు.



## ఏసీబీకి పట్టుబడ్డ వనస్థలిపురం సబ్ రిజిస్టర్ రాజేష్

**ఎల్బీనగర్, విశాలభారతి:**
వనస్థలిపురం సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. సబ్ రిజిస్ట్రార్ రాజేశ్ రూ. 70 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు అడ్డంగా దొరికిపోయారు. ఓ రిజిస్ట్రేషన్ విషయంలో డబ్బులు డిమాండ్ చేసి రూ. 70 వేలు తీసుకుంటుండగా అతన్ని అదుపులోకి తీసుకున్నారు. రాజేశ్‌తో పాటు డాక్యుమెంట్ రైటర్ రమేశ్‌ను కూడా అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అయితే ఆస్తి రిజిస్ట్రేషన్ విషయంలో ఓ వ్యక్తి నుంచి రూ. లక్ష లంచం డిమాండ్ చేశారు సబ్ రిజిస్ట్రార్. ఇవాళ రూ. 70 వేలు లంచం తీసుకుంటుండగా రాజేశ్‌ను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.



## వినాయక చవితి ఆర్గనైజర్లకు పోలీసు సూచనలు

**చౌటుప్పల్, విశాలభారతి:**
చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని చౌటుప్పల్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి, వినాయక చవితి ఆర్గనైజర్లకు పోలీసులు తగు సూచనలు తెలిపారు. ఈ సందర్భంగా సూచనలు వినాయక మండపం ఏర్పాటు చేసేముందు స్థానిక పోలీస్ స్టేషన్ నుండి అనుమతి పొందాలి. పబ్లిక్ ప్లేస్ ఆక్రమణ చేయకుండా, ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా లొకేషన్ ఫిక్స్ చేయాలి. శబ్ద నియంత్రణ లౌడ్ స్పీకర్లు రాత్రి 10:00 పీఎం తరువాత వాడకూడదు. డెసిబెల్ లిమిట్ లోనే మ్యూజిక్ పెట్టాలి. డీజే సౌండ్ సిస్టమ్స్ వాడరాదు. సెక్యూరిటీ చర్యలు సీసీ కెమెరాలు అమర్చడం తప్పనిసరి. ఆర్గనైజర్లు కొన్ని వాలంటీర్లను నియమించుకోవాలి. పోలీసుల సూచన మేరకు సర్వైలెన్స్ మరియు ఎంట్రీ ఎగ్జిట్ కంట్రోల్ ఏర్పాటు చేయాలి. సమాజ శాంతి భద్రత ఏవైనా ప్రొవోకేటివ్ సాంగ్స్,బేనర్లు,పోస్టర్లు, స్పీచెస్ వద్దు. ఇతర మతాల భావోద్వేగాలను దెబ్బతీయకుండా జాగ్రత్త వహించాలి. ట్రాఫిక్ మరియు ర్యాలీ నియమాలు ఇమ్మర్షన్ ప్రాసెషన్ కోసం ముందుగానే రూట్ మాప్ పోలీసులకు సమర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఏసిపి నర్సింరెడ్డి సీఐ మన్మథ కుమార్ మరియు ఎస్ఐలు స్థానికులు పాల్గొన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.